# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి






బుధవారం 23 సెప్టెంబర్ 2026 పేజీలు : 8



## అదిలాబాద్ రిమ్స్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# సీరియస్

## విచారణ కు ఆదేశం



- ఆదిలాబాద్ రిమ్స్ లో ఎ. సి రేడియేటర్ పేలిన ఘటణ లో ముగ్గురు నవజాత శిశు వుల మృతి
- ఘటన సమయంలో 25 మంది నవజాత శిశువులు
- మొదట ఒకరు చికిత్స పొం దుతూ మరో ఇద్దరు
- ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి
- బాధ్యులపై చర్యలు తీసు కుంటామని హామీ
- అర్ధరాత్రి ఘటనతో ఉలిక్కి పడ్డ జిల్లా వాసులు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా కేంద్రం లో ని రిమ్స్ ఆస్పత్రిలో రోగుల తో పాటు జిల్లా వాసులు ఒ క్కసారిగా ఉలిక్కిపడ్డారు. అందరూ ప్రశాంతంగా నిద్ర లోకి జారుకున్న తరుణం లో సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఏసీ రేడియేట ర్ షార్ట్ సర్క్యూట్ తో పేలిం ది. ఈ ఘటనలో ఒక నవ జాత శిశువు అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురి పరి స్థితి విషమంగా ఉన్నట్లు ఆ స్పత్రి వర్గాలు పేర్కొన్నాయి.





## రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ

- ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్ర క్చర్ సేఫ్టీ ఆడిట్‌లు నిర్వ హించాలి
- రిమ్స్‌ను 950 పడకల సూ పర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అ భివృద్ధి చేస్తాం
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



## కాంగ్రెస్‌లో పార్టీలో అంతర్గత పోరు!

**మంచిర్యాలప్రతినిధి సెప్టెంబర్22(ప్రజాజ్యోతి)** అధికార కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మంచిర్యాల నియోజకవర్గంలో మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంతెన జగన్‌మోహన్‌రావు మధ్య రాజకీయంగా దూరం పెరిగిందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో సాగుతోంది.ఇటీవల చోటుచేసుకున్న నాయకుల పర్యటనలు, సమావేశాలు,ఫ్లెక్సీల వివాదం ఈ చర్చకు మరింత ఆజ్యం పోసినట్లయింది.





## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలి

**బాధితులకు పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి**

**కొత్త జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డిఆదేశాలు**

**సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మంత్రులతో సహ ఖానాపూర్ ఆదివాసి శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నత అధికార విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర హైదరాబాదులోని సచివాలయంలో మంగళవారం నిర్వహించినట్లు ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు ఎస్సీ, ఎస్టీలకు సామాజిక న్యాయం, సంక్షేమ పథకాలు, అట్రాసిటీ కేసుల పరిష్కారం, బాధితులకు అందాల్సిన పరిహారం తదితర అంశాలపై సమీక్షించారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, సంక్షేమ పథకాల్లో వారికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు. అట్రాసిటీ కేసులు నమోదైన వెంటనే దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా వేగంగా పరిష్కరించాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో, ఎలాంటి జాప్యం లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు అవసరమైన సహాయం, పునరావాస చర్యలు కూడా సమర్థవంతంగా అందేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులను కొత్త జిల్లాల్లో కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరంపై చర్చించారని అయితే కొత్త జిల్లాల్లో ప్రత్యేక కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని అన్నారు ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని సమావేశంలో స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఖానాపూర్ ఎమ్మెల్యే,వెడ్మ బొజ్జు పటేల్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఒక సీఎం ఆదేశాల మేరకు పాత 10 జిల్లాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానాలు 33 జిల్లాల్లో విస్తరించనున్నట్లు, ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు సైతం ఈ సౌకర్యం ఎస్సీ ఎస్టీలకు కలుగుతుందని ఆదివాసి పోరు బిడ్డ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆకాంక్షించారు

## ఘనంగా గణేష్ నిమజ్జనం.. పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి):**మండలంలోని తన స్వగ్రామమైన రాజురాలో బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన నివాసంలో గ్రామస్తులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం బంజారా సాంప్రదాయ పద్ధతిలో వినాయకుడికి ప్రత్యేకంగా "భోగ్" నివేదించిన తర్వాత నిమజ్జన శోభాయాత్రను, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ ప్రజలు, యువకులు ఎల్లప్పుడూ ఒకే తాటిపై నిలిచి, సోదరభావంతో కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజుర గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతికి ఘనంగా వీడ్కోలు పలికారు.

## జీవనంలో హిందీ జాతీయ భాష అవసరం సర్పంచ్ దొనికేని లక్ష్మీ దయానంద్

**పాఠశాలలో ఘనంగా హిందీ దినోత్సవం**




**ఖానాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజాజ్యోతి)** జీవనంలో జాతీయ హిందీ భాష అవసరమని, జాతీయ సమైక్యత ను నిలిపేందుకు హిందీ ఒక మార్గమని ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ సర్పంచ్ దోనికేని లక్ష్మి దయానంద్ అన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దోనికేని లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దోనికేని లక్ష్మి మాట్లాడుతూ.. దేశ సమగ్రతకు, వివిధ సంస్కృతుల అనుసంధానానికి జాతీయ భాషగా హిందీ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఇలాంటి వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, ఏకపాత్రాభినయాలు, హిందీ ప్రసంగాలు చిత్రలేఖన ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొనికేని వెంకటేష్, గ్రామ పెద్దలు దొనికేని దయానంద్, హిందీ ఉపాధ్యాయులు గడప దీప్తి, జాగ్గండ్ లక్ష్మణ్ రావు, ఉపాధ్యాయులు శంకర్ శేఖర్ అంజయ్య, ఇమ్రాన్, శోభారాణి, కిషన్ ప్రసాద్, చందన షఫీ ఫరాజ్ విజయ్ రవి వినోద్ రాజ్ ధర్మయ్య స్వప్న గంగాధర్ రమేష్ ఖూర్షీ సృజన పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 22 ,( ప్రజాజ్యోతి ).**ఆదిలాబాద్ లో పర్యటించి, స్వల్ప విరామం కొరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టియానా జె. చోంగ్తూ లకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో మంత్రి సమావేశమయ్యి, వివిధ అంశాలపై చర్చించారు.మంత్రికి స్వాగతం పలికినవారిలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఎస్పీ శ్రీనివాస్, ఆర్డీఓ దేవీదాస్, వైద్యారోగ్య శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు.

## జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో మస్కాపూర్ పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి..




**ఖానాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం (డ్రాయింగ్) పోటీల్లో ఖానాపూర్ మండలం మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని మామిడి శ్రీహిత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం లో మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని శ్రీహితతో పాటు ఆమె తండ్రి మామిడి రమేష్ కు సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు కళలు, సృజనాత్మక రంగాల్లో రాణించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన శ్రీహిత త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా రాణించి పాఠశాలకు, జిల్లాకుపేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రెడ్ టీచర్ జాదవ్ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, శంకర్, శేఖర్, అంజయ్య, ఇమ్రాన్, శోభారాణి, దీప్తి, స్వప్న, లక్ష్మణ్ రావు, ఫరాజ్ ,షఫీ, విజయ్, రవి, నర్సయ్య,వినోద్, గంగాధర్, రమేష్, నితీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొని విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

# రిమ్స్ అగ్నిప్రమాద ఘటన పై సమగ్ర విచారణ







**ఎలక్ట్రికల్, ఫైర్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించాలి**

**రిమ్స్‌ను 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం**

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటన పై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళ వారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన మంత్రి, అగ్నిప్రమాదం జరిగిన నవజాత శిశు వార్డును పరిశీలించారు. ప్రమాద సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, చిన్నారుల ప్రస్తుత వైద్య పరిస్థితి, చికిత్స అందుతున్న విధానం, తీసుకున్న తక్షణ చర్యలపై జిల్లా కలెక్టర్ రాజర్షిషా, రిమ్స్ అధికారులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రిమ్స్ డైరెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, రిమ్స్ వైద్యులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సోమవారం రాత్రి సుమారు 11.40 గంటల సమయంలో రిమ్స్‌లోని నవజాత శిశు వార్డులో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. ప్రాథమిక విచారణలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఏసీ యూనిట్‌లో మంటలు చెలరేగి, ఏసీకి సంబంధించిన ప్లాస్టిక్ భాగాలు కాలిపోవడంతో దట్టమైన పొగ వ్యాపించినట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని చెప్పారు. ప్రమాదం జరిగిన వెంటనే రిమ్స్ సిబ్బంది, జిల్లా యంత్రాంగం, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో స్పందించి, చికిత్స పొందుతున్న నవజాత శిశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తక్షణ చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, ప్రభావిత చిన్నారులకు అత్యవసర వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ముగ్గురు నవజాత శిశువులు మృతి చెందడం బాధాకరమని మంత్రి తెలిపారు. ప్రభావిత చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట స్థానిక ప్రైవేట్ ఆస్పత్రుల సహకారాన్ని కూడా తీసుకున్నట్లు వెల్లడించారు. రిమ్స్‌లో మాతా, శిశు సంరక్షణ సేవలను మరింత బలోపేతం చేసేందుకు 150 పడకల మదర్ అండ్ చైల్డ్ హెల్త్ భవనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. దీనివల్ల ప్రసూతి సేవలు, తల్లుల సంరక్షణ, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అదనపు సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ప్రస్తుతం రిమ్స్‌లో సుమారు 800 పడకలు ఉన్నాయని, అదనంగా 150 పడకల ఎంసిఎచ్ భవనం ఏర్పాటు చేయడం ద్వారా రిమ్స్‌ను సుమారు 950 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రిమ్స్‌లో పలు కొత్త విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. థలసేమియా, సికిల్‌సెల్ అనీమియా, హిమోఫీలియా వంటి వ్యాధులకు మెరుగైన వైద్యం అందించేందుకు హెమటాలజీ విభాగం, రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవల కోసం ఎమర్జెన్సీ విభాగం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రిమ్స్‌లో పీజీ వైద్య విద్యార్థుల సంఖ్య, ఓపీ, ఐపీ సేవలను పెంచడంతో పాటు పీడియాట్రిక్స్, గైనకాలజీ, రేడియాలజీ తదితర విభాగాల్లో పీజీ సీట్ల పెంపునకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.అగ్నిప్రమాద ఘటనపై సమగ్ర విచారణ కోసం నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, భద్రతా లోపాలు, నిర్వహణలో లోపాలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలను కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. రిమ్స్‌లో కింది మూడు కీలక సేఫ్టీ ఆడిట్‌లను నిర్వహించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్, ఫైర్ సేఫ్టీ ఆడిట్, సివిల్ స్ట్రక్చర్ సేఫ్టీ ఆడిట్ నిపుణుల కమిటీ నివేదిక, సేఫ్టీ ఆడిట్‌ల ఆధారంగా రిమ్స్‌లో అవసరమైన మరమ్మతులు, అదనపు మౌలిక వసతులు, పునరుద్ధరణ పనులు, కొత్త భవనాల నిర్మాణం, అదనపు సిబ్బంది నియామకం తదితర అంశాలపై సమగ్ర అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పిస్తామని మంత్రి తెలిపారు. రిమ్స్‌లో మెయింటెనెన్స్, మానిటరింగ్, భద్రతా ప్రమాణాల అమలులో ఏమైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను అన్ని కోణాల్లో పరిశీలిస్తామని చెప్పారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం లేదా బాధ్యతా రాహిత్యం బయటపడినా, నిబంధనల ప్రకారం తగిన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రిమ్స్‌లో మౌలిక వసతులను బలోపేతం చేయడం, అవసరమైన మానవ వనరులను సమకూర్చడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ఆస్పత్రిలో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చాంగ్తూ, డీఎంఈ వాణి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో మంద మకరంద్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో సాధన, వైద్యులు, అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే చిన్నారుల మరణాలు

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)**జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చిన్నారుల పాలిట శాపంగా మారిందని మాజీ మంత్రి జోగు రామన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో చిన్నారుల మరణాలు చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వం ఆసుపత్రుల నిర్వహణపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. మంగళవారం రిమ్స్ ఆసుపత్రిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి సందర్శించిన జోగు రామన్న ఆసుపత్రిలోని పరిస్థితులను పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో వైద్య రంగం నిర్లక్ష్యానికి గురవుతోందని విమర్శించారు. జిల్లాకు ఇన్‌చార్జి కాంగ్రెస్ మంత్రులు ఉన్నప్పటికీ రిమ్స్ ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకునేందుకు కనీసం ఒక్కసారి కూడా సందర్శించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు సైతం రిమ్స్ ఆసుపత్రి పరిస్థితులపై దృష్టి సారించకపోవడం బాధ్యతారాహిత్యమని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన ఆయన పారిశుద్ధ్య పరిస్థితులపై అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో చెత్త కుప్పలు గుట్టలుగా పేరుకుపోవడం, పరిశుభ్రత లోపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే రిమ్స్‌లో చికిత్స పొందుతున్న రోగుల పరిస్థితి మరింత ఆగమ్యగోచరంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రిమ్స్ నుంచి పట్టణంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రులకు చిన్నారులను తరలించడంతో, జోగు రామన్నతో పాటు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయా ఆసుపత్రులకు వెళ్లి చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని, వైద్యులకు సూచించారు. చిన్నారుల తల్లి దండ్రులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరణించిన చిన్నారుల ఆత్మకు శాంతి చేకూరాలని జోగు రామన్న ప్రార్థించారు. విషాదంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని, బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రిమ్స్ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశం



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఎస్ఎన్‌సీయూ వార్డులో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనలో ఇద్దరు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకర మని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలి పారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్య వేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఘటనకు దారితీసిన కార ణాలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని, భవి ష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆసుపత్రు ల్లో భద్రతా చర్యలను పటిష్టం చేయాలని ఆదేశించారు.

## మదర్ యూనిట్ ను సందర్శించిన సెర్ప్ టీం



**దిలావర్ పూర్ ,సెప్టెంబర్ 22,( ప్రజాజ్యోతి ).** ఈరోజు దిలావ ర్పూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గల మణికంఠ గ్రామ సంఘం, శ్రీరామా ఎస్ హెచ్ జి సభ్యురాలు అయినటు వంటి చాపెల్లి శ్యామల భర్త పేరు చిన్నయ్య వారికి సంబంధించిన సక్సెస్ స్టోరీలో భాగంగా మదర్ యూనిట్‌ను సందర్శించడం జరిగింది. ఖర్చులు లాభనష్టాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. వి బి జి రాంజీ నుండి షెడ్డుని తీసుకున్నామని బ్యాంకు లింకేజీ నుంచి 150000,, నేషనల్ జీవనోపాదుల ( ఎన్ ఆర్ ఎల్ ఎం )నుంచి 3 లక్షల రూపాయలు స్త్రీ నిధి నుంచి లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల 50 వేల రూపాయలు అప్పుగా తీసుకొని చెప్పడం జరిగింది ప్రతి నెల కిస్తుల ప్రకారం రికవరీ 100% చెల్లిస్తున్నామని వారు వివరించడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు నాలుగు సార్లు పిల్లలను తీసుకువచ్చి అమ్మడం జరిగిందని 1000 కోడి పిల్లలకు అయ్యే ఖర్చు ఒక్కో కోడి పిల్ల 32 రూపాయలకు కొన్నామని వ్యాక్సినేషన్ ఖర్చు దాణా ఖర్చు అన్నిటికి కలిపి 40 రోజులగాలను 45000 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని 25000 వరకు లాభం వస్తుందని వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సెర్ప్ టీం నుంచి వచ్చిన సాహిత్య మేడం డిపిఎం ఫామ్ ఏనుగు శోభ రాణి ఏపీఎంలు అర్జు భాయ్,అడ్డిగ బోసు,, సీసీలు ముత్యం, పోశెట్టి వివో ఏలు రవి,సుమలత మహిళలు మరియు మదర్ యూనిట్ కి సంబంధించిన చాపెల్లి శ్యామల చిన్నయ్య పాల్గొనడం జరిగింది.

# ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి యాప్‌లో నమోదు చేయాలి



జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు



**మంచిర్యాల, 22,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** జిల్లాలో ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, ఇతర నిల్వ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో గుర్తించి సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, మేనేజర్ శ్రీకళతో కలిసి ఎస్‌డబ్ల్యూసీ గోదాముల మేనేజర్లు, సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాముల నిల్వ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో గుర్తించి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లలో భాగంగా అవసరమైన నిల్వ స్థలాలను గుర్తించి అందుబాటులో ఉంచాలని తెలిపారు.అనంతరం జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. సామర్థ్యానికి అనుగుణంగా రైస్ మిల్లులకు కేటాయించిన ధాన్యానికి సంబంధించిన సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. సిఎంఆర్ డెలివరీలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వానాకాలం 2026--27 సీజన్‌కు సంబంధించి జిల్లా సహకార అధికారి కరుణాకర్, జిల్లా సహకార మార్కెటింగ్ మేనేజర్ ప్రమోద్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులు, మెప్మా, డీసీఎంఎస్ ప్రతినిధులతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్ణీత మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అదనంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని, గోనె సంచులను భద్రపరిచేందుకు సరిపడా ఏర్పాట్లు చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం తాగునీరు, నీడ, మూత్రశాలలు, విద్యుత్, టేబుళ్లు, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు ఏర్పాటు చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా రెండు ఎలక్ట్రానిక్ తూకం పరికరాలు, 30 టార్పాలిన్లు, ఒక ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ప్యాడీ క్లీనర్ లేని చోట ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరుస క్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలని, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని, తేమశాతం, ఇతర నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం తీసుకువచ్చే రైతుల నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం నకళ్లను తీసుకోవాలని, వ్యవసాయ విస్తరణ అధికారి జారీ చేసిన టోకెన్ ఆధారంగా ఓపీఎంఎస్‌లో వివరాలను పరిశీలించాలని తెలిపారు. కౌలు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా జారీ చేసిన కౌలు రైతు ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ప్రతి సన్న రకం ధాన్యం సంచిపై 'ఎస్' అక్షరం, సెంటర్ కోడ్‌ను ఎరుపు రంగుతో తప్పనిసరిగా రాసిన తర్వాతే ధాన్యం నింపాలని, బస్తాలను ఎరుపు రంగు దారంతో కుట్టాలని తెలిపారు. దొడ్డు రకం ధాన్యం బస్తాలను ఆకుపచ్చ రంగు దారంతో కుట్టాలని, వాటిపై ఎలాంటి అక్షరాలు రాయకూడదని స్పష్టం చేశారు. సన్న, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరు లారీల్లో రవాణా చేయాలని తెలిపారు.తూకం సమయంలో తేమశాతం, పొల్లు, రాళ్లు, మట్టి పెడ్డలు లేకుండా నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత పూర్తి బాధ్యత కొనుగోలు కేంద్రం నిర్వాహకులదేనని, కొనుగోలు చేసిన వెంటనే తూకం వివరాలతో కూడిన కొనుగోలు పత్రాన్ని సంబంధిత రైతుకు అందించాలని తెలిపారు. జిల్లాలో కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కొనుగోలు రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు ట్యాబ్‌లో కూడా నమోదు చేయాలని తెలిపారు. ట్రక్ చిట్‌లో నమోదు చేసిన రైతుల వివరాల ప్రకారమే మిల్లులకు ధాన్యం సరఫరా చేయాలని సూచించారు.ట్యాబ్‌లో వివరాలు నమోదు చేసిన అనంతరం రైతులకు చెల్లింపులు చేయడానికి రైస్ మిల్ ట్రక్ చిట్ రసీదు కాపీ, రైతు కొనుగోలు పత్రాన్ని జిల్లా మేనేజర్, పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఇతర కొనుగోలు కేంద్రాల నుంచి తీసుకున్న లేదా పంపిన గోనె సంచుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేసి రీకన్సిలియేషన్ సమయంలో సమర్పించాలని సూచించారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, రైస్ మిల్లులకు పంపిన ధాన్యం వివరాలను అందించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ వి. రాములు సూచించారు. సమావేశంలో సివిల్ సప్లయిస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపము వద్ద 108 ప్రసాదాలతో నైవేద్యాలు . .

**తాండూర్: సెప్టెంబర్ 22** ప్రజాజ్యోతివినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం రోజున తాండూర్ మండలం తంగళ్ళపల్లి లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో నేలకొల్పిన వినా యక మండపము వద్ద మహిళలు 108 ప్రసాదాలతో వినాయ కునికి నైవేద్యముగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా మహిళలు పూజల్లో పాల్గొని మొక్కలు చెల్లించుకు న్నారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి తాండూర్ ఐబి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో పార్టీలో అంతర్గత పోరు!

**మంచిర్యాలప్రతినిధి సెప్టెంబర్22(ప్రజాజ్యోతి)** అధికార కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మంచిర్యాల నియోజకవర్గంలో మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంతెన జగన్‌మోహన్‌రావు మధ్య రాజకీయంగా దూరం పెరిగిందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో సాగుతోంది.ఇటీవల చోటుచేసుకున్న నాయకుల పర్యటనలు, సమావేశాలు,ఫ్లెక్సీల వివాదం ఈ చర్చకు మరింత ఆజ్యం పోసినట్లయింది.

**--కొత్త సమీకరణాలపై చర్చ**

**చెన్నూరు ఎమ్మెల్యే,మంత్రి గడ్డం వివేక్** వెంకటస్వామి,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో జగన్‌మోహన్‌రావు సన్నిహితంగా కార్యక్రమాల్లో పాల్గొంటుండటం స్థానికంగా చర్చకు దారితీస్తోంది.వారి పర్యటనల్లో మంచిర్యాల ప్రాంతానికి చెందిన కొందరు కాంగ్రెస్‌నాయకులు,ప్రజాప్రతినిధులుపాల్గొంటుండటంతో పార్టీ రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుకు సన్నిహితంగా ఉన్న నాయకులు ఇప్పుడు ఇతర నేతలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.దీంతో మంచిర్యాల కాంగ్రెస్‌లో మరో రాజకీయ కేంద్రం ఏర్పడుతోందా?అనే చర్చ మొదలైంది.

**--ఫ్లెక్సీల వివాదంతో వేడెక్కిన వాతావరణం**

ఇటీవల కాలంలో ఎంపీ గడ్డంవంశీకృష్ణ,జగన్‌మోహన్‌రావుకు సంబంధించిన ఫ్లెక్సీలు తొలగించారు అనే ఆరోపణలు వెలువడ్డాయి.ఈఘటనపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఫ్లెక్సీలు ఎవరు చించారన్నది అధికారికంగా తేలాల్సి ఉంది.అయితే ఈ ఘటనతో పార్టీలోని అంతర్గత విభేదాలపై చర్చ మరింత ముదిరింది.ఒకే పార్టీకి చెందిన నాయకుల కార్యక్రమాలకు సంబంధించిన ఫ్లెక్సీల విషయంలో వివాదం తలెత్తడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తిని పెంచింది.ఘటనపై పూర్తి వాస్తవాలు అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

**--కార్పొరేటర్ల చూపు ఎటువైపు?**




మంచిర్యాల కార్పొరేషన్‌కు చెందిన కొందరు నాయకులు, కార్పొరేటర్లు జగన్‌మోహన్‌రావు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కనిపించడం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.మాజీ మున్సిపల్ చైర్మన్ తదితర నాయకులు కూడా ఆయనకు దగ్గరవుతున్నారన్న ప్రచారం సాగుతోంది.ఇదే సమయంలో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు తనకు అనుకూలంగా ఉన్న నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వివిధ పదవులు,బాధ్యతల్లో తన అనుచరులకు అవకాశం కల్పిస్తూ నియోజకవర్గంలో తన రాజకీయ బలాన్ని కొనసాగిస్తున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**--ఒకే పార్టీ.. రెండు శిబిరాలా?**

మంచిర్యాల కాంగ్రెస్‌లో ప్రస్తుతం కనిపిస్తున్న పరిణామాలు పార్టీ శ్రేణుల్లో కొత్త చర్చకు తెరలేపాయి.ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న నాయకులు ఒకవైపు.. జగన్‌మోహన్‌రావు చుట్టూ సమీకృతమవుతున్న నాయకులు మరోవైపు కనిపిస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. అయితే నాయకులు వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే అధికారికంగా రెండు వర్గాలు ఏర్పడ్డాయని నిర్ధారించడానికి ఆధారం కాదు. సంబంధిత నాయకుల ప్రకటనలు, పార్టీ అధికారిక నిర్ణయాల ఆధారంగానే పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



**--అధిష్ఠానం దృష్టి సారిస్తుందా?**

స్థానికంగా నాయకుల మధ్య దూరం మరింత పెరిగితే దాని ప్రభావం పార్టీ కార్యకలాపాలపై పడే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది.ఎన్నికల సమయంలో కలిసికట్టుగా పనిచేసిన నాయకులు ఇప్పుడు వేర్వేరు రాజకీయ కార్యక్రమాల్లో కనిపిస్తుండటం కార్యకర్తల్లోనూ ఆసక్తి రేపుతోంది.మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ప్రేమ్‌సాగర్‌రావు కొనసాగుతున్న నేపథ్యంలో,ఆయన నాయకత్వానికి ప్రత్యామ్నాయంగా మరో రాజకీయ సమీకరణం బలపడుతుందా? అన్నది ప్రస్తుత చర్చల్లో కీలక అంశంగా మారింది.ఫ్లెక్సీల వివాదం నేతల వరుస భేటీలు.. వేర్వేరు కార్యక్రమాలు.. నాయకుల మధ్య పెరుగుతున్న దూరం.. ఇవన్నీ మంచిర్యాల కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలకు సంకేతాలుగా కనిపిస్తున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలే అసలు సమీకరణాలను స్పష్టం చేయనున్నాయి.

# నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ కాలనీలో ఘనంగా గణపతి హోమం



రాత్రి మహిళల దీపోత్సవం, నృత్యాలతో అలరించిన వేడుకలు

**మంచిర్యాల, 21, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద మంగళవారం లోకకళ్యాణార్థం గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం పల్లవి శ్రీహరి, శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి అరుణ యోగేశ్వర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులతో గణపతి హోమాన్ని ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లపై శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, టీజీఈజేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జేఏసీ



కార్యవర్గ సభ్యులతో నిర్వహించే చర్చలు సఫలం కావాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలైన పీఆర్సీ, పెండింగ్ ఆరు డీఏలు, పాత పెన్షన్ విధానం అమలు, ఎన్ఈహెచ్ఎస్‌ను సమర్థవంతంగా అమలు చేయడం, పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర సమస్యలు పరిష్కారం కావాలని శ్రీ సిద్ధి వినాయకుని ప్రార్థించినట్లు తెలిపారు. రాత్రి నిర్వహించిన మహిళల దీపోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించడంతో పాటు నృత్యాలతో సందడి చేశారు. దీపోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో రసాయనాలతో కూడిన రంగులను ఉపయోగించకుండా సహజమైన పసుపు, కుంకుమ, పూలను వినియోగించాలని సూచించారు. నదులు, చెరువులు, జలాశయాలు కాలుష్యానికి గురికాకుండా ప్రతి ఒక్కరూ



సహకరించాలని, ప్రభుత్వ సూచనలు పాటిస్తూ పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.గణపతి హోమంలో శ్రీనివాస్--కళ్యాణి దంపతులు, సునీల్--శ్రావణి దంపతులు, వెంకన్న--శిరీష దంపతులు పాల్గొని హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు సైండ్ల మొండయ్య, నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, సతీష్ కుమార్, తిరుపతి రెడ్డి, సునీత, టి.తిరుపతి, జె.రాంకుమార్, ప్రసాద్, ఉషన్న తదితరులతో పాటు టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం

### మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్

### క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ










**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు .టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. సామాజిక కార్యకర్త చెరుకు సర్వోత్తమ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, స్థానిక సర్పంచ్ విజయలక్ష్మి కలిసి 30 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. సామాజిక కార్యకర్త చెరుకు సర్వోత్తమ్ రెడ్డి పిలుపునకు స్పందించి క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు అందించడం అభినందనీయమన్నారు. జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులకు స్థానిక ఎన్జీవోలు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు మరింతగా సహకరించాలని కోరారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి కఫం పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని సకాలంలో గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధిగ్రస్తులను గుర్తించడంతో పాటు మారుమూల ప్రాంతాల్లో పోర్టబుల్ ఎక్స్‌రే ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల సూచనల మేరకు ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నిక్షయ్ పోషణ్ యోజన కింద ప్రతి నెలా రూ. 1,000 పోషణ భత్యం అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ నిర్ధారణ పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకొని ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ ముస్తఫా, డాక్టర్ అశోక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, నామ్దేవ్, క్షయ వ్యాధి నియంత్రణ సిబ్బంది సాయిరెడ్డి, అనిల్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలకు మంత్రుల హాజరు







**పట్టణం లో రాత్రి భారీ బైక్ ర్యాలీ.. ఘనంగా జన్మదిన వేడుకలు**

**మహాప్రస్థానం, తిరుపతి హాస్పిటల్‌ను సందర్శించిన మంత్రులు**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం నుంచి మంచిర్యాల పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ ఉత్సాహభరితంగా సాగింది. ఈ ర్యాలీలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ గజమాలతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును శాలువాలతో సన్మానించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో గోదావరి తీరాన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నిర్మించిన మహాప్రస్థానాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు, ఇతర నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52వ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుపతి హాస్పిటల్‌ను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావుతో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ తిరుపతి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ

ప్రకారంగా భోజనం అందించాలి...

భోజన శాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**తాండూర్ సెప్టెంబర్ 22, ప్రజాజ్యోతి** ప్రభుత్వ పాఠశాలలలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను మండల తహసిల్దార్ జ్యోత్స్న తో కలిసి పరిశీలించారు. భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామ నక్షాలు, రైతుల సంబంధిత భూముల నిర్ధారణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రికార్డులతో సరి చూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి, ఆసరా పింఛన్ల దరఖాస్తుల పరిశీలన వివరాలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గర్భిణుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవ అందించాలని, గర్భిణులు సమయానుసారంగా అవసరమైన పరీక్షలు చేసుకొని, పౌష్టిక ఆహారం తీసుకోవాలని, తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ప్రసవం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఓటరు వివరాలు జాబితాలో తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధృవపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం బెల్లంపల్లి మండల కేంద్రంలో భారత జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో తలపెట్టిన గోశాల కొరకు డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జాతీయ రహదారుల సంస్థ పి.డి. అజయ్ మణికుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల కొరకు జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో 1 ఎకరం 15 గుంటల విస్తీర్ణంలో గోశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మంచిర్యాల పట్టణంలో అంజనీపుత్ర ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక మండలిని సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని కుల, మతాలకు అతీతంగా సామరస్యంతో సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా అందరూ కలిసి జరుపుకోవాలని, నిమజ్జన ప్రాంతాలలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్‌లో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



ఎమ్మెల్యే పాయల్ శంకర్





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22,(ప్రజా జ్యోతి)**రిమ్స్ ఆదిలాబాద్‌లోని నవ జాత శిశువుల వార్డులో సో మవారం అర్ధ రాత్రి చోటు చేసుకున్న అనూహ్య ఘటన అత్యంత దురదృష్టకరమ ని, బాధాకరమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నవజాత శిశువుల వార్డులో ఏసీ పేలడం/దెబ్బ తినడం కారణంగా వెలువ డిన పొగ, విషవాయువుల ప్రభావంతో ఇద్దరు మృతి చెందిన ఘటనపై ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఈ అత్యవసర పరిస్థితిని వెంటనే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, వారితో కలిసి మం గళవారం రిమ్స్ ఆదిలాబాద్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వైద్యులు, రిమ్స్ అధికారులతో ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ, “రిమ్స్‌లో ఇలాంటి ఘటన జరగడం అత్యంత అనూహ్యమైనది, అవాం ఛనీయమైనది, ఇది దురదృ ష్టకరం. ముఖ్యంగా నవజాత శిశువుల వార్డులో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం మరింత బాధాకరం” అన్నారు. ఘటనకు గల అసలు కారణాలను వెలుగులోకి తీసుకురావ డానికి సమగ్ర, నిష్పక్షపాత విచారణ చేప ట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. విచారణలో బాధ్యత వహించిన వారి నిర్లక్ష్యం లేదా లోపాలు బయటపడితే, నిబంధనల ప్రకారం తగిన చ ర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రిమ్స్ లోని విద్యుత్, ఏసీ, ఫైర్ సే ఫ్టీ, ఇతర భద్రతా వ్యవస్థల ను సమగ్రంగా తనిఖీ చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు పటిష్టంగా చేపట్టాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, బాధితకు టుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

# అభివృద్ధి పేరుతో ప్రజాధనం వృథా?

## మాణిక్‌గూడ రైట్ కెనాల్ పనులపై పూర్తిస్థాయి విచారణ జరపాలి పనులు దెబ్బతినడంపై అధికారులే సమాధానం చెప్పాలి

## గ్రామాన్ని సందర్శించి శాశ్వత పరిష్కారం చూపాలి: మాజీ ఎంపీ మీడియం బాబూరావు

**ఆసిఫాబాద్ సెప్టెంబరు 22 ప్రజా జ్యోతి** కొమురం భీం ప్రాజెక్టు రైట్ కెనాల్ మరమ్మతుల పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మీడియం బాబూరావు డిమాండ్ చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి సమీపంలోని మాణిక్‌గూడ గ్రామంలో రైట్ కెనాల్ మరమ్మతుల పనులను మంగళవారం ఆయన ప్రజా సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. మరమ్మతులు పూర్తయిన కొద్దికాలానికే కాలువ పరిసర ప్రాంతాల్లో మట్టి కొట్టుకుపోవడం, సీసీ రోడ్డు దెబ్బతినడంతో గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియం బాబూరావు మాట్లాడుతూ.. రైట్ కెనాల్ మరమ్మతుల కోసం ప్రభుత్వ నిధులతో పనులు చేపట్టినప్పటికీ, పనులు పూర్తయిన అనంతరం వాటి పరిస్థితిపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకే కాలువకు ఆనుకుని ఉన్న మట్టి కొట్టుకుపోవడంతో పాటు సీసీ రోడ్డు సైతం దెబ్బతిన్నట్లు పేర్కొన్నారు. దీంతో కాలువ పరిసరాల్లో పరిస్థితి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. గ్రామస్థుల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు ఆ ప్రాంతం నుంచి వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.

### నాణ్యతపై ప్రశ్నలు

ప్రభుత్వం ప్రజల అవసరాల కోసం నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతుందని, ఆ పనులు నాణ్యతా ప్రమాణాలతో పూర్తయితేనే ప్రజలకు దీర్ఘకాలికంగా ప్రయోజనం కలుగుతుందని బాబూరావు అన్నారు. అయితే మాణిక్‌గూడ రైట్ కెనాల్ వద్ద చేపట్టిన మరమ్మతుల పనులు వర్షాలకు దెబ్బతిన్నట్లు కనిపిస్తుండటంతో పనుల నాణ్యతపై సమగ్రంగా పరిశీలన జరపాల్సిన అవసరం ఉందన్నారు. పనులకు ఎంతమేర నిధులు మంజూరయ్యాయి? అంచనాలు ఎలా రూపొందించారు? ఏ సంస్థ లేదా కాంట్రాక్టర్ పనులు చేపట్టారు? పనుల్లో ఏయే మెటీరియల్ ఉపయోగించారు? పనులు పూర్తయిన తర్వాత సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారా? నాణ్యతా పరీక్షలు నిర్వహించారా? వంటి అంశాలను అధికారులు పరిశీలించాలని



కోరారు. కేవలం రికార్డుల్లో పనులు పూర్తయినట్లు చూపించడం కాకుండా క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

### అధికారుల పర్యవేక్షణపై ఆరా

ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుందని బాబూరావు అన్నారు. పనులు జరుగుతున్న సమయంలో నాణ్యతను పరిశీలించడంతోపాటు, పనులు పూర్తయిన తర్వాత వాటి పరిస్థితిని కూడా అధికారులు గమనించాలని సూచించారు. తక్కువ సమయంలోనే పనులు దెబ్బతింటే అందుకు కారణాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రజాధనం ఖర్చు చేసిన తర్వాత పనులు దెబ్బతిని మళ్లీ అదే పనులకు ప్రభుత్వ నిధులు కేటాయించాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజల సొమ్ముతో చేపట్టే ప్రతి పనిలో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనం ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

### కలెక్టర్ స్వయంగా పరిశీలించాలి

మాణిక్‌గూడ గ్రామంలోని రైట్ కెనాల్ పరిస్థితిని జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించాలని మాజీ ఎంపీ మీడియం బాబూరావు కోరారు. కాలువ, దాని పరిసరాలు, దెబ్బతిన్న సీసీ రోడ్డు ప్రాంతాలను పరిశీలించి గ్రామస్థులకు ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకోవాలని అన్నారు. సమస్యను కేవలం తాత్కాలికంగా పూడ్చివేయకుండా భవిష్యత్తులో వర్షాలు వచ్చినా ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని



కోరారు. కాలువకు ఆనుకుని ఉన్న రహదారి దెబ్బతినడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రతరం కాకముందే అధికారులు స్పందించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కాలువ గట్టు పటిష్టత, నీటి ప్రవాహం, రోడ్డు భద్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.

### విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

మాణిక్‌గూడలో జరిగిన పనులపై ఉన్నతాధికారులతో పూర్తిస్థాయి సాంకేతిక విచారణ జరిపించాలని బాబూరావు డిమాండ్ చేశారు. పనుల నాణ్యతలో లోపాలు ఉన్నట్లు విచారణలో తేలితే నిబంధనల ప్రకారం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిధుల వినియోగంపై కూడా పారదర్శకంగా వివరాలు వెల్లడించాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన అభివృద్ధి పనులు కొద్దికాలానికే దెబ్బతింటే దాని ప్రభావం చివరకు ప్రజలపైనే పడుతుందని పేర్కొన్నారు. గ్రామస్థుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి రైట్ కెనాల్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జిల్లా అధికారులు తక్షణమే స్పందించి మాణిక్‌గూడ గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించాలని టీఏజీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి నేర్పల్లి అశోక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిర్పూర్ పేపర్ మిల్లు మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు కె. రాజన్నతో పాటు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బొక్కలగుట్టలో సర్వీస్ రోడ్డు పనుల పర్యవేక్షణ

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి):** బొక్కలగుట్ట గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రహదారి వద్ద చేపడుతున్న సర్వీస్ రోడ్డు, అండర్ బ్రిడ్జి, సెంటర్ లైటింగ్ పనులను మంచిర్యాల డీసీపీ ఎగండి భాస్కర్ మంగళవారం పర్యవేక్షించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పనులను పరిశీలించారు. బొక్కలగుట్ట నుంచి రాళ్లవాగు మీదుగా మంచిర్యాల వైపు వెళ్లే మార్గంలో సర్వీస్ రోడ్డు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో పోలీసు శాఖ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, జాతీయ రహదారి అధికారుల సహకారంతో పనులు చేపట్టారు. అండర్ బ్రిడ్జి, సర్వీస్ రోడ్డు ఏర్పాటుతో పాటు చీకటి ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని 14 సెంటర్ లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేస్తున్నారు. పనుల పురోగతిని డీసీపీ పరిశీలించి సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మందమర్రి సీఐ పి. రమేష్, ఎస్ఐ జై శ్రీధర్, జాతీయ రహదారి అధికారులు, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్, బొలిశెట్టి కనకయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.



# సింగరేణి బొగ్గులో బంగారాన్ని చూడగలిగితే దానినే విజన్ అంటారు

**సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ)**

**మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్ సింగ్**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి బొగ్గులో కూడా బంగారాన్ని చూడగలిగితే దానినే విజన్ అంటారని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టీఎన్‌టీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. మణిరామ్ సింగ్ అన్నారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు వాటా అందించే విధానానికి 1998లో శ్రీకారం చుట్టిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టిని సింగరేణి కార్మికులు ఎన్నటికీ మర్చిపోలేరని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి గురించి బహిరంగ లేఖను విడుదల చేశారు. నష్టాల ఊబిలో ఉన్న సింగరేణిని లాభాల బాట పట్టించేందుకు చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు సంస్థ అభివృద్ధిలో కీలక మలుపుగా నిలిచాయని తెలిపారు. 1998లో తొలిసారిగా సింగరేణి లాభాల్లో కార్మికులకు 10 శాతం వాటా ఇచ్చే విధానాన్ని ప్రారంభించారని, ఆ తర్వాత కాలంలో ఆ వాటా 34 శాతానికి చేరిందన్నారు. సింగరేణి వార్షిక లాభం రూ.2,360 కోట్లుగా ఉన్న సందర్భంలో 34 శాతం వాటా కింద రూ.819 కోట్ల మేర కార్మికులకు చెల్లింపు జరిగిందని, ఒక్కో కార్మికుడికి సుమారు రూ.1,95,610 వరకు లాభాల వాటా అందిందని తెలిపారు. లాభాల్లో కార్మికులను భాగస్వాములను చేయడం ద్వారా వారిలో సంస్థ పట్ల యాజమాన్య భావన పెంచే ప్రయత్నం జరిగిందన్నారు. 1998కు ముందు సింగరేణిలో తరచూ సమ్మెలు, ధర్నాలు, నక్సలిజం ప్రభావం, సికాస కార్యక్రమాలతో సంస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, నష్టాల కారణంగా బీఐఎఫ్ఆర్ వరకు వెళ్లి అప్పుల




భారంతో దివాలా తీసే పరిస్థితికి చేరిందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో సింగరేణికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల విధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. యాజమాన్యం, కార్మికుల మధ్య వారధిగా గుర్తింపు కార్మిక సంఘం ఉండటంతో కార్మిక సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఏర్పడిందని, తద్వారా సమ్మెలకు చెక్ పెట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థను నిలబెట్టేందుకు కార్మికులను సంస్థలో భాగస్వాములుగా భావించి లాభాల్లో వాటా ఇచ్చే విధానం తీసుకురావడం దూరదృష్టితో కూడిన నిర్ణయమని అన్నారు. నేడు సింగరేణి తెలంగాణ సిరుల తల్లిగా మారిందంటే గతంలో వేసిన బలమైన పునాదులే కారణమని మణిరామ్ సింగ్ అన్నారు. కొందరు సంక్షేమ పథకాలను ఓటు బ్యాంకుగా చూస్తారని, అయితే వ్యవస్థలను ఎలా బలోపేతం చేయాలో చంద్రబాబు నాయుడు చూపించారని పేర్కొన్నారు. లక్షలాది కుటుంబాలకు ఆధారంగా నిలిచిన సింగరేణి చరిత్ర ఒక విజయగాథగా



నిలిచిందన్నారు. అలాగే 1985లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సుమారు 40 వేల మంది నిరుద్యోగులకు ఎలాంటి లంచం లేకుండా పరుగు పందెం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలు సింగరేణి అభివృద్ధిపై ఎలాంటి ప్రభావం చూపించాయో ఈ తరానికి వాస్తవాలు తెలిసేలా ఈ బహిరంగ లేఖను విడుదల చేస్తున్నట్లు మణిరామ్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఎల్‌యూ ఉపాధ్యక్షులు గద్దల నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, ఓ. జీవరత్నం, కొత్తూరు నారాయణ, బొల్లు మల్లయ్య, గజ్జ దుర్గయ్య, బి. సత్యనారాయణ, గారు పుల్లయ్య, పి. పోచమల్లు, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ రిమ్స్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్

**విచారణకు ఆదేశం మొదట ఒకరు చికిత్స పొం దుతూ మరో ఇద్దరు**

**ఆదిలాబాద్ రిమ్స్‌లో ఎ. సి రేడియేటర్ పేలిన ఘటణ లో ముగ్గురు నవజాత శిశు వుల మృతి**

**ఘటన సమయంలో 25 మంది నవజాత శిశువులు**

**ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన రాష్ట్ర వైద్యా రోగ్య శాఖ మంత్రి**

**బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ**

**అర్ధరాత్రి ఘటనతో ఉలిక్కి పడ్డ జిల్లా వాసులు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో రోగులతో పాటు జిల్లా వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అందరూ ప్రశాంతంగా నిద్రలోకి జారుకున్న తరుణంలో సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా ఏసీ రేడియేటర్ షార్ట్ సర్క్యూట్ తో పేలింది. ఈ ఘటనలో ఒక నవ జాత శిశువు అక్కడికక్కడే మృతి చెందగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఘటన జరిగిన సమయంలో ఆగదిలో దాదాపు 25 మంది నవజాత శిశువులు చికిత్సలు పొందుతు న్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చికిత్స పొందుతూమం గళవారం ఉదయం మరో ఇద్దరు నవజాత శిశువులు మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాల ద్వారా తెలిసింది. సిబ్బందిని నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగినట్లు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. అర్ధ రాత్రి జరిగిన ఈ ఘటనతో రోగులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఏసి రేడియేటర్ పేలడం, ఐదు రోజుల నవ జాత శిశువు అక్కడి కక్కడే మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. ఊపి రాడక మరో ముగ్గురు పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే సిబ్బంది అప్రమత్తమై వారందరినీ ఇతర చోటు కు తరలించి చికిత్సలు అందించారు. అయినప్పటికి ఇద్దరు మృతి చెందారు. మృతుల సంఖ్య మూడుకు చేరింది. ఈ ఘటన తెలుసుకున్న వెంటనే అదే అర్ధ రాత్రి జిల్లా కలెక్టర్ రాజర్షి



షా, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసిం గ్ రాథోడ్ సంఘటన స్థలా నికి చేరుకొని పరిస్థితిని స మీక్షించారు. పరిస్థితి ని పరిశీలించి నవజాత శిశు వులందరినీ ఆగది నుంచి ఖాళీ చేయించి ఇతర ప్రాం తానికి తరలించారు. ఈ ఘటన ఒక్కసారి అకస్మాత్తు గా జరగడంతో రోగులంత ఉక్కిరి బిక్కిరిగా పరుగులు తీశారు. తమ నవజాత శిశు వులను ఎత్తుకొని పరుగులు తీశారు. మృతి చెందిన నవజాత శిశువు ఐదు రోజుల ఇచ్చోడకు చెందిన శిశువుగా ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. మరో ఇద్దరు శిశువుల మృతి పై విచారణ జరుపుతున్నారు.ఈ ఘటన పై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్‌లు ప్రకటించారు. ఘటనపై విచారణ మరింత వేగవంతం చేశారు. మరో ముగ్గురు శిశువుల పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో వారికి మెరుగైన చికిత్సలు అందించినా వారి ప్రాణాలు నిలువ లేకపోయాయి. మరో 22 మంది నవజాత శిశువులకు ఇతర ప్రాంతాల్లో చికిత్సలు అందిస్తున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్**

**ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పిం**



**చాలని ఆదేశం**

అదిలాబాద్ రిమ్స్ ఘటన పై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఇంత పక డ్బందీ చర్యల మధ్య జరు గుతున్న ఈ చికిత్సలో ఈ విధంగా ఎందుకు జరిగిందని రిమ్స్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమ్స్‌లో జరిగే సంఘటనపై పూర్తిగా ఆరా తీశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఈ ఘట ణ పై సి ఎం ఆరాతీశారు. ఇదిలా ఉండగా ఈఘటన పై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావులను ఆదేశించారు.

**రిమ్స్ ఆస్పత్రిని సందర్శిం చిన వైద్యారోగ్య శాఖ మం త్రి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆదిలాబాద్ రిమ్స్ ఘటన తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ ర్సింహ మంగవారం ఉదయం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు. ఘటణ జరిగిన గదులను పరిశీలించి ఘటణ పై ఆరా తీశారు. ఆసుపత్రిలో నవ జాత శిశువుల మృతి పై పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రజాపాలనలో లాభాల శిఖరానికి ఏపీఎచ్‌ఎంఈఎల్

## మూడేళ్లలో రూ.34.20 కోట్ల నికర లాభం 2025-26లోనే రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల లాభాలు

## మూసివేత అంచుల నుంచి జాతీయస్థాయి సంస్థగా ఎదిగే దిశగా అడుగులు

## సింగరేణి నిర్వహణ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో కొత్త ఉత్సాహం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో విస్తరణ చర్యలు







**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** దాదాపు మూడు దశాబ్దాల క్రితం రూ.21 కోట్ల పేరుకుపోయిన నష్టాలు.. మూతపడే పరిస్థితి.. కానీ, సింగరేణి ఆధీనంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు రూ.60.85 కోట్ల లాభాలు (సంచిత లాభాలు). అందులోనూ గత మూడేళ్లలోనే రూ.34.20 కోట్ల నికర లాభాలు ఆర్జించడం విశేషం. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ రంగ సంస్థగా మనుగడే ప్రశ్నార్థకంగా మారిన ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఏపీఎచ్‌ఎంఈఎల్) ఇప్పుడు సింగరేణి అనుబంధ సంస్థగా ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత లాభాల బాటలో దూసుకుపోతోంది. ముఖ్యంగా గత మూడేళ్లుగా సంస్థ ఆర్థిక పనితీరు గణనీయంగా మెరుగుపడింది. 2023 డిసెంబరులో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణి విస్తరణతోపాటు దాని అనుబంధ సంస్థ ఏపీఎచ్‌ఎంఈఎల్‌ను జాతీయస్థాయి సంస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చేపట్టిన చర్యలు సంస్థకు నూతన జవసత్వాలను అందించాయి. సింగరేణితోపాటు ఇతర భారీ పరిశ్రమలకు యంత్రాలు, వాటి విడిభాగాలను తయారు చేసి సరఫరా చేస్తున్న ఏపీఎచ్‌ఎంఈఎల్ తన 50 ఏళ్ల చరిత్రలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.23.33 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.

### మూడేళ్లుగా వరుస లాభాలు

ఒకప్పుడు తీవ్ర నష్టాలతో మూసివేత అంచులకు చేరిన ఏపీఎచ్‌ఎంఈఎల్ ఇప్పుడు వరుసగా లాభాలను నమోదు చేస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.1.05 కోట్లు, 2024-25లో రూ.9.87 కోట్లు, 2025-26లో రూ.23.33 కోట్ల నికర లాభాలను సాధించడం విశేషం. దీంతో 1998-99లో సింగరేణి ఆధీనంలోకి వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు (2025-26) సంస్థ ఆర్జించిన మొత్తం లాభాలు రూ.60.85 కోట్లకు చేరాయి.

### జాతీయ స్థాయికి ఏపీఎచ్‌ఎంఈఎల్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, దిశానిర్దేశంతో సింగరేణి నాయకత్వంలో ఏపీఎచ్‌ఎంఈఎల్‌ను జాతీయ స్థాయిలో పోటీపడే సంస్థగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. గత ఏడాది ఆగస్టులో ఉప ముఖ్యమంత్రి స్వయంగా ఏపీఎచ్‌ఎంఈఎల్ ప్లాంటును సందర్శించి సంస్థ పనితీరు, అభివృద్ధి ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. సంస్థ కేవలం తెలుగు రాష్ట్రాల్లోని పరిశ్రమలకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త తరహా యంత్రాలు, యంత్ర విడిభాగాలను తయారు చేయడంతోపాటు ఉత్పత్తులను విస్తరించి కొత్త మార్కెట్లను సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్లాంటులో పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి కార్మికులతో మాట్లాడి వారిని ప్రోత్సహించారు.

### సింగరేణి నుంచి.. దేశంలోని దిగ్గజ సంస్థల వరకు

గతంలో ప్రధానంగా సింగరేణి వంటి సంస్థలకు యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేసిన ఏపీఎచ్‌ఎంఈఎల్ ఇప్పుడు తన మార్కెట్‌ను దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. బీహెచ్‌ఈఎల్, జెన్‌కో, ఎన్‌ఎండీసీ, ఆర్‌ఐఎన్‌ఎల్ వంటి ప్రముఖ సంస్థలకు కూడా యంత్రాలు, విడిభాగాలను సరఫరా చేస్తూ జాతీయస్థాయిలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. కొత్త సంస్థల నుంచి ఆర్డర్లు సాధించడం, ఉత్పత్తుల్లో వైవిధ్యం తీసుకురావడం, వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టడం సంస్థ ఆర్థిక పనితీరు మెరుగుపడటానికి దోహదపడుతున్నాయి.

### మూసివేత అంచుల నుంచి విజయప్రస్థానం

పరిశ్రమలకు యంత్ర విడిభాగాలు, చిన్నతరహా యంత్రాలను తయారు చేసి సరఫరా చేయడంతోపాటు స్థానికులకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 1976లో విజయవాడకు సమీపంలోని కొండపల్లి వద్ద 209 ఎకరాల్లో ఏపీఎచ్‌ఎంఈఎల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మొదట అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు (ఏపీఐడీసీ) 62.35 శాతం వాటా ఉండగా.. పబ్లిక్ షేర్ హోల్డర్లకు 35.08 శాతం, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 2.56 శాతం వాటా ఉండేది. ప్రారంభ దశలో ఆశించిన స్థాయిలో ఆర్డర్లు రాకపోవడం, అవసరానికి మించి సిబ్బందిని నియమించుకోవడం తదితర కారణాలతో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఒక దశలో ఉద్యోగుల సంఖ్య సుమారు 800కు చేరింది. నష్టాలు పెరగడంతో 1992లో సంస్థను బీఐఎఫ్‌ఆర్‌కు నివేదించగా, 1993 నాటికి ఆర్థికంగా తీవ్ర సంక్షోభంలోకి వెళ్లింది. 1997-98 నాటికి రూ.21 కోట్ల నికర నష్టాలతో సతమతమవుతోంది. పరిస్థితి మరింత దిగజారడంతో 2002 నవంబరు 28న సంస్థ మూసివేతకు సంబంధించి బీఐఎఫ్‌ఆర్ ఉత్తర్వులు జారీ చేసే స్థితికి చేరింది.

### కొత్త ఊపిరి పోసిన సింగరేణి

ఏపీఎచ్‌ఎంఈఎల్ సంక్షోభంలో ఉన్న సమయంలో దానిని ఆదుకునేందుకు సింగరేణి ముందుకొచ్చింది. 1994 నుంచి సింగరేణికి అవసరమైన కొన్ని యంత్రాలు, విడిభాగాల కొనుగోలుకు ఏపీఎచ్‌ఎంఈఎల్‌కు ఆర్డర్లు ఇవ్వడం ప్రారంభించింది. భూగర్భ గనుల్లో కార్మికుల రవాణాకు ఉపయోగించే మ్యాన్ రైడింగ్ సిస్టమ్స్, భారీ షావెల్స్‌కు అవసరమైన బకెట్లు, రూఫ్ బోల్టింగ్ రాడ్లు తదితర ఉత్పత్తులకు ఆర్డర్లు ఇచ్చి సంస్థకు అండగా నిలిచింది. అయితే కేవలం ఆర్డర్లు ఇవ్వడం ద్వారా సంస్థను పూర్తిస్థాయిలో గట్టెక్కించడం సాధ్యం కాకపోవడంతో ఏపీఎచ్‌ఎంఈఎల్‌లో పెట్టుబడులు పెట్టి నిర్వహణ బాధ్యతలు చేపట్టేందుకు సింగరేణి ముందుకొచ్చింది. 1997-98లో రూ.9.18 కోట్ల ఈక్విటీ పెట్టుబడితో ఈ ప్రక్రియను ప్రారంభించింది. అనంతరం సింగరేణి మొత్తం రూ.14.08 కోట్ల పెట్టుబడితో 81.54 శాతం వాటాను కలిగి ప్రధాన భాగస్వామిగా మారింది. ప్రస్తుతం పబ్లిక్ షేర్ హోల్డర్లకు 11.81 శాతం, ఏపీఐడీసీకి 5.79 శాతం వాటా, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 0.86 శాతం వాటా కలిగి ఉంది.

### సింగరేణి నిర్వహణతో మారిన దశ

సంస్థను లాభాల బాట పట్టించేందుకు ఆర్డర్లు ఇవ్వడమే కాకుండా నిర్వహణలోనూ సింగరేణి కీలక పాత్ర పోషించింది. సింగరేణి నుంచి జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని ఏపీఎచ్‌ఎంఈఎల్ ఎండీగా నియమించడంతోపాటు పర్సనల్, ఇతర కీలక విభాగాల నిర్వహణకు అధికారులను నియమించింది. ఇటీవల కాలంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఏపీఎచ్‌ఎంఈఎల్‌లో సింగరేణి నిర్వహణ పద్ధతులు, వ్యయ నియంత్రణ, ఉత్పాదకత పెంపు, కొత్త ఆర్డర్ల సాధన వంటి చర్యలతో ఏపీఎచ్‌ఎంఈఎల్ క్రమంగా ఆర్థికంగా బలోపేతమైంది. ఒకప్పుడు నష్టాల్లో ఉన్న సంస్థ గణనీయమైన లాభాలు ఆర్జించే స్థాయికి చేరింది.

### విద్యుత్ ఖర్చు తగ్గించేందుకు 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్

ఏపీఎచ్‌ఎంఈఎల్‌ను మరింత లాభదాయకంగా మార్చేందుకు వ్యయ నియంత్రణపైనా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ప్లాంట్ ప్రాంగణంలో 300 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఏపీఎచ్‌ఎంఈఎల్ ప్రస్తుతం తన ప్లాంట్ విద్యుత్ అవసరాలకు ఏటా సుమారు రూ.60 లక్షలు ఖర్చు చేస్తోంది. కొత్త సోలార్ ప్లాంట్‌తో విద్యుత్ వ్యయం గణనీయంగా తగ్గనుంది. 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ద్వారా రోజుకు సుమారు 1,200 కిలోవాట్ అవర్‌ల విద్యుత్ ఉత్పత్తి కానుంది. దీనివల్ల నెలకు సుమారు రూ.2 లక్షల వరకు విద్యుత్ ఖర్చు ఆదా అయ్యే అవకాశం ఉంది. సోలార్ ప్లాంట్ నిర్మాణానికి సుమారు రూ.1.24 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, విద్యుత్ బిల్లుల రూపంలో వచ్చే ఆదాతో దాదాపు ఐదేళ్లలో ఈ పెట్టుబడిని తిరిగి పొందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. విద్యుత్ ఖర్చుల ఆదాతోపాటుగా క్లీన్ ఎనర్జీ దిశగా వేసిన ఒక గొప్ప ముందడుగుగా భావించవచ్చు.

### మరింత విస్తరణ దిశగా..

ఏపీఎచ్‌ఎంఈఎల్‌ను జాతీయ స్థాయి భారీ ఇంజినీరింగ్ సంస్థగా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలపై ప్లాంట్ అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ప్లాంటును సందర్శించి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడం, ఉద్యోగులు, కార్మికులతో మాట్లాడటం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని అధికారులు తెలిపారు .

# నేడు ఆయుర్వేద దినోత్సవం ...

**ఆయుర్వేదం.. భారతీయ ఆరోగ్య విజ్ఞానానికి చిరునామా**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధం ఎంత ప్రాచీనమో.. భారతదేశానికి ఆయుర్వేదంతో ఉన్న అనుబంధం కూడా అంతే ప్రాచీనమైనదని ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే భావనను భారతీయ జీవన విధానం ఎప్పటినుంచో విశ్వసిస్తోందని, శరీరం, మనస్సు, ఆహారం, జీవనశైలి, ప్రకృతి మధ్య సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. ఆయుర్వేదం ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23న ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారత ప్రభుత్వం 2025 మార్చి 23న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా సెప్టెంబర్ 23ను ప్రతి సంవత్సరం ఆయుర్వేద దినోత్సవంగా నిర్ణయించిందన్నారు. అంతకుముందు ధన్వంతరి జయంతి లేదా ధన్తేరస్ రోజున ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించేవారని, ధన్తేరస్ తేదీ చాంద్రమాన క్యాలెండర్ ఆధారంగా మారుతుండటంతో స్థిరమైన తేదీగా సెప్టెంబర్ 23ను నిర్ణయించినట్లు తెలిపారు .'ఆయుః' అంటే జీవితం, 'వేద' అంటే జ్ఞానం అని, అందువల్ల ఆయుర్వేదం అంటే జీవితం గురించి తెలిపే జ్ఞానం అని అర్థమని వివరించారు. ఆయుర్వేదం కేవలం అనారోగ్యానికి చికిత్స అందించే విధానం మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, వ్యాధులను నివారించడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంపై కూడా దృష్టి సారించే సమగ్ర విధానంగా అభివృద్ధి చెందిందన్నారు. ఆయుర్వేదంలో వాత, పిత్త, కఫ అనే మూడు దోషాల సమతుల్యతకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వ్యక్తి శరీర స్వభావం, ఆహారపు అలవాట్లు, వాతావరణం, వయసు, జీవన విధానం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయుర్వేద సిద్ధాంతాలు సూచిస్తాయని పేర్కొన్నారు. సరైన ఆహారం తీసుకోవడం, తగినంత నిద్ర, శారీరక



శ్రమ, మానసిక ప్రశాంతత వంటి అంశాలకు నేటి ఆధునిక జీవనశైలిలో కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. పసుపు, అల్లం, తులసి, ఉసిరి, వేప వంటి అనేక ఔషధ మొక్కలు భారతీయ సంప్రదాయంలో శతాబ్దాలుగా ఉపయోగంలో ఉన్నాయని చెప్పారు. మన చుట్టూ లభించే వనమూలికల ఔషధ విలువను గుర్తించి, వాటిపై శాస్త్రీయ అధ్యయనాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయుర్వేదంలో పరిశోధన, ప్రామాణికత, నాణ్యత, భద్రతకు మరింత ప్రాధాన్యత పెరగాలని సూచించారు. మారుతున్న జీవనశైలి కారణంగా ఒత్తిడి, నిద్రలేమి, శారీరక శ్రమ లేకపోవడం, సమయపాలన లేని ఆహారం వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యకరమైన దినచర్య, సమతుల్య ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్య పరిరక్షణ పద్ధతులపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అయితే 'సహజమైనది' అంటే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా సురక్షితమైనదనే అపోహకు దూరంగా ఉండాలని ఆళవందార్ వేణు మాధవ్ సూచించారు. ఆయుర్వేద మందులు లేదా ఔషధ



మూలికలను వైద్యుల సలహా లేకుండా స్వయంగా వినియోగించకూడదన్నారు. ముఖ్యంగా ఇతర మందులు ఉపయోగిస్తున్న వారు అర్హత కలిగిన వైద్య నిపుణుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానం చేయడం ద్వారా ప్రజలకు మరింత సురక్షితమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించవచ్చన్నారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, వైద్య సంస్థలు, ప్రజా సంస్థలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఔషధ మొక్కల పెంపకం, ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రత, వ్యాయామం, యోగా, ప్రకృతి పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి టీబీజీకేఎస్ నిరంతర పోరాటం

**టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**

**టీబీజీకేఎస్‌లోకి భారీగా చేరికలు**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కార్మికుల సమస్యల పరిష్కారానికి టీబీజీకేఎస్ నిరంతర పోరాటం చేస్తుందని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి లు అన్నారు . మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఇందారం ఐకే-1ఏ గనిలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)లోకి పలువురు కార్మికులు భారీగా చేరారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కార్మికులకు కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ 47 హామీలు, కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ ఆరు గ్యారంటీలతో పాటు 37 హామీలు ఇచ్చి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలుగా ఎన్నికయ్యాయని, అయితే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా మెడికల్ బోర్డు విషయంలో కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. సింగరేణిలో ఇటీవల రెండు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో కాసిపేట-1, పీవీకే-5 షాఫ్ట్ గనుల్లో కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయాన్ని కూడా గమనించామని నాయకులు అన్నారు. వారసత్వ ఉద్యోగాలను గతంలో జాతీయ కార్మిక సంఘాలు కోల్పోయే పరిస్థితి కల్పించగా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీబీజీకేఎస్ ద్వారా కారుణ్య నియామకాలు చేపట్టి సుమారు 13 వేల మంది కార్మిక కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని మిర్యాల రాజిరెడ్డి తెలిపారు. గుర్తింపు సంఘాలు ఎన్నికైన తర్వాత 16 నెలలపాటు మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మిక



కుటుంబాలను ఇబ్బందులకు గురిచేశాయని మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. టీబీజీకేఎస్ ఆందోళనల నేపథ్యంలో మెడికల్ బోర్డు నిర్వహించినప్పటికీ కనీసం 50 శాతం మందిని కూడా అన్‌ఫిట్‌గా ప్రకటించలేదని పేర్కొన్నారు. పెర్క్స్‌పై అలవెన్సులు సాధించామని చెబుతున్న కార్మిక సంఘాలు 2010--11 ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియాలో పెర్క్స్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ అలవెన్సులు చెల్లించినప్పుడు సింగరేణిలో ఎందుకు చెల్లించలేదో వివరించాలని నాయకులు ప్రశ్నించారు. గత నెల 27న జరిగిన ఆర్ఎల్‌సీ సమావేశంలో పలు అంశాలపై ఒప్పందాలు జరిగాయని, అందులో పీపీఈ కిట్లకు సంబంధించిన అంశం కూడా ఉందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో మళ్లీ ఏఐటీయూసీ పీపీఈ కిట్లు, మెటీరియల్ కోసం మెమోరాండం ఎందుకు సమర్పించిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, పొగాకు రమేష్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, గని ఫిట్ సెక్రటరీలు గడ్డం మల్లన్న, ధరణి దేవేందర్, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శులు రామారావు, దేవేందర్ రెడ్డి, బ్రాంచ్ నాయకులు గడ్డం మహిపాల్ రెడ్డి, గొర్ల సంతోష్, దేవేందర్, జగదీశ్, రాజునాయక్, సతీష్, తుమ్మల రాజిరెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పూదరి తిరుపతికి మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్ష బాధ్యతలు

**మంచిర్యాల, 22సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులుగా ఎన్నికైన పూదరి తిరుపతి కి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా నూతన నంగా బాధ్యతలు స్వీకరించిన పూదరి తిరుపతికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల కార్పొ రేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్ సుద్దమల్ల హరికృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఏబీఏపీ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా టీవీ పుల్లంరాజు ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణకు స్థానం లభించడంపై అయ్యప్ప భక్తుల హర్షం



**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** అఖిలభారతీ య అయ్యప్పధర్మ ప్రచార సభ (ఏబీఏపీ) ట్రస్ట్ నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళ వారం శబరిమల నారాయణ తోడులోని ఏబీఏపీ అన్నదాన మందిరంలో నిర్వహించారు. ఏబీఏపీ మేనేజింగ్ ట్రస్టీ పీఎన్కే మేనన్ ఎన్నికల అధికారిగా, ఏబీఏపీ ప్రధాన కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ పరిశీలకులుగా వ్యవహరించారు. ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే ట్రస్ట్ ద్వైవార్షిక ఎన్నికల్లో తెలంగాణకు చెందిన దాతోకచిచ్చు వెంకట పుల్లంరాజు (టీవీ పుల్లంరాజు) ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రస్ట్ అధ్యక్షుడిగా కేరళ కు చెందిన కే. అయ్యప్పదాస్, ప్రధాన కార్యదర్శిగా తెలంగాణకు చెందిన టీవీ పుల్లంరాజు, కోశాధికారిగా తమిళనాడుకు చెందిన ఆర్. వెంకటేశన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ట్రస్ట్ సభ్యులుగా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో పాటు తెలంగాణ నుంచి రాచర్ల రమేష్ (హైదరాబాద్), బయ్యాన సంతోష్ (హనుమకొండ) ఆంధ్రప్రదేశ్ నుంచి లంకబాబు (విజయవాడ), ప్రవీణ్ నంబూద్రి (విశాఖపట్నం), తమిళనాడు నుంచి ఎల్.ఆర్. రాజు (కరూర్), వినాయగం (రాణిపేట), టీ. వెంకటేశన్ (తిరువణ్ణామలై), కర్ణాటక నుంచి వంశీకృష్ణ ఎన్నికయ్యారు.

**తెలుగు రాష్ట్రాలకు గౌరవం...............**

అయ్యప్ప స్వామి భక్తుల సేవా ట్రస్ట్‌లో తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తికి ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం ఇదే ప్రథమమని ప్రతి నిధులు తెలిపారు. తెలంగాణ నుంచి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిగా టీవీ పుల్లంరాజు, కోశాధికారిగా రాచర్ల రమేష్, సభ్యులుగా బయ్యాన సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన అయ్యప్ప స్వామి భక్తులు, ఏబీఏపీ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన టీవీ పుల్లంరాజు మాట్లాడుతూ శబరిమలలో అయ్యప్ప స్వామి భక్తులకు అందించే సేవల్లో తెలుగు రాష్ట్రాల భాగస్వామ్యాన్ని మరింత పెంచుతామని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ట్రస్ట్ సేవలను విస్తరించడం తో పాటు ట్రస్ట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ము ఖ్యంగా మండల, మకరవిళక్కు సీజన్‌లో శబరిమలకు వచ్చే అయ్యా ప్ప భక్తులకు అన్నదాన మండపం ద్వారా నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాదాన్ని అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. జ్యోతి మకరవిళక్కు సీజన్‌లో సుమారు ఎనిమిది లక్షల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేసేలా ప్రణాళికలు రూ పొందిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా సేవలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని టీవీ పుల్లంరాజు తెలిపారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి.సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్



**జన్నారం,సెప్టెంబర్22(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధి లోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే వాగు వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం జరిగే గణేష్ నిమజ్జనాల కోసం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాగు వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మొరం పోయించి లెవలింగ్ పనులు చేయించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనాలను జరుపుకోవాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న గుంత పూడ్చివేత ప్రధాన రహదారి పక్కన ఉన్న ప్రమాదకరమైన గుంతపై కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మంద రాజేష్ సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అదే సమయంలో అక్కడ నిమజ్జన పనులు జరుగుతుండడంతో సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందితో గుంతను మొరంతో పూడ్చివేయించి ప్రమాదాలు జరగకుండా నివారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో రాహుల్ గుప్త, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మంద రాజేష్ పాల్గొన్నారు.

## మంచిర్యాలలో 30 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), ఐటీ అండ్ ఈసీ శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని మంచిర్యాల ప్రాంతీయ కేంద్రంలో జిల్లాలోని విద్యార్థులు, ఉద్యోగాన్వేషకుల కోసం 30 రోజుల ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ కేంద్రం మేనేజర్ జి. సాయి కుమార్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు . జిల్లాలోని విద్యార్థులు, ఉద్యోగాన్వేషకుల ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. శిక్షణలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు మృదువైన నైపుణ్యాలపై ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. పాఠ్య ప్రణాళికలో కృత్రిమ మేధస్సు (ఏఐ), బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ రంగం, పైథాన్ వంటి అంశాలను చేర్చినట్లు తెలిపారు. శిక్షణలో పాల్గొనదలచిన అభ్యర్థులు సెప్టెంబర్ 23 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తులకు సెప్టెంబర్ 25 చివరి తేదీ అని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలను ఐడీఓసీ రూమ్ నంబర్ జీ-13లో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9502786438, 9676535290 నంబర్లలో సంప్రదించాలని కోరారు. ఈ ఉచిత శిక్షణ ద్వారా అభ్యర్థులకు విలువైన అభ్యాస అవకాశాలు లభించడంతో పాటు ఐటీ, సేవా రంగాల్లో వివిధ వృత్తి మార్గాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందని సాయి కుమార్ తెలిపారు. జిల్లాలో ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఉద్యోగాన్వేషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు

## ఆదిలాబాద్‌లో ప్రత్యేక ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22,( ప్రజా జ్యోతి)** ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ఆధార్‌కు సంబంధించిన సమస్యలను స్థానికంగానే పరిష్కరించేందుకు ప్రత్యేక జిల్లా ఆధార్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు తెలిపారు. మంగళవారం స్థానిక విద్యానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ఆధార్ సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్ట ర్ మాట్లాడుతూ, ఆధార్ సేవల కోసం ప్రజలు హైదరా బాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరంలే కుండా జిల్లాలోనే అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చి నట్లు తెలిపారు. కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్‌లోని వివరాల సవరణ, చిరునామా తదితర వివరాల నవీకరణ, బయోమెట్రిక్ అప్‌డేట్ వంటి సేవలను ఈ కేంద్రంలో పొందవచ్చని పేర్కొన్నారు కేంద్రంలో ఏడుగురు ఆధార్ ఆపరేటర్లు సేవలు అందిస్తు న్నారని తెలిపారు. రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు ఆధార్ నమో దు, వివరాల నవీకరణ తదితర సేవలు పొందేలా కేంద్రా న్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమన్వయంతో సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు.ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కేంద్రం వారం లో ఏడు రోజులూ, ఆదివా రంతో సహా పనిచేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. దీంతో ఉద్యోగులు, విద్యా ర్థులు, ప్రజలు తమకు అ నుకూలమైన రోజున ఆధార్ సేవలను పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆధార్‌కు సంబంధించిన స మస్యలు, ఫిర్యాదుల పరి ష్కారం కోసం కేంద్రంలో ప్ర త్యేకంగా గ్రీవెన్స్ మేనేజర్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆధార్‌కు సంబం ధించిన సమస్యలను స్థాని కంగానే పరిష్కరించుకునే అవకాశం కల్పించినట్లు చె ప్పారు.కొత్త ఆధార్ నమో దు కోసం ఎలాంటి రుసుము ఉండదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ ఉచి తంగానే ఉంటుందని తెలి పారు. యూఐడీఏఐ నిర్దేశిం చిన రుసుముల మేరకే ఇత ర ఆధార్ సేవలు పొందాల ని, నిర్ణీత రుసుములకు మించి ఎలాంటి అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవ సరం లేదని ప్రజలకు సూ చించారు. నిబంధనల మేర కు మాత్రమే సేవలు అందిం చాలని కేంద్ర నిర్వాహకుల కు ఆదేశించారు.జిల్లా ప్ర జలు ప్రత్యేక ఆధార్ సేవా కేంద్రాన్ని సద్వినియోగం చే సుకుని తమ ఆధార్ సంబం ధిత సేవలను సులభంగా పొందాలని అదనపు కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఈడీఎం రవి, మేనేజర్ శ్రవ ణ్, శ్రీనివాస్, హరినాథ్, మా జర్ హుస్సేన్, కుందన్ తది తరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా తగ్గుతున్న పెర్మనెంట్ బొగ్గు ఉద్యోగుల సంఖ్య




**ఒకప్పుడు అనగా కొన్ని పదుల ఏళ్ల క్రితం పెర్మనెంట్ బొగ్గు ఉద్యోగుల సంఖ్య 8**

**2026 సెప్టెంబర్ 1 నాటికి కోల్ ఇండియా వ్యాప్తంగా మొత్తం 2,08,616 మంది**

**తెలంగాణ లోని సింగరేణి లో కూడా అదే పరిస్తితి ...ఒకప్పుడు 1 లక్షా 26 వేల మంది**

**ప్రస్తుతం 39,800**

**ఇపుడు కోల్ ఇండియాలో ఉద్యోగుల సంఖ్య 2.08 లక్షల మంది**


**ఐదు నెలల్లో 3,450 మంది తగ్గుదల**

**"వర్క్‌ఫోర్స్ సమ్మరీ " లో అనుబంధ సంస్థల వారీగా పూర్తి వివరాలు విడుదల**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియా లిమిటెడ్ 2026 ఆగస్టు నెలకు సంబంధించిన వర్క్‌ఫోర్స్ సమ్మరీని విడుదల చేసింది. 2026 సెప్టెంబర్ 1 నాటికి కోల్ ఇండియా వ్యాప్తంగా మొత్తం 2,08,616 మంది ఉద్యోగులు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. 2026 ఆగస్టు 1 నాటికి 2,09,153 మంది ఉండగా, నెల వ్యవధిలో 537 మంది తగ్గారు. 2026 ఏప్రిల్ 1 నాటికి ఉన్న 2,12,066 మందితో పోలిస్తే ఐదు నెలల్లో 3,450 మంది నికర తగ్గుదల నమోదైంది. కోల్ ఇండియా మొత్తం ఉద్యోగుల్లో 15,132 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 1,93,484 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎగ్జిక్యూటివ్ విభాగంలో 35 మంది బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్‌లు, 7 మంది డిప్యూటేషన్‌పై ఉన్న సీవీఓలు, 15,090 మంది ఇతర ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. నాన్-ఎగ్జిక్యూటివ్‌లలో 51,403 మంది ఎం/రేటెడ్, 1,42,081 మంది డీ/రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు.

**అనుబంధ సంస్థల వారీగా పూర్తి మానవ వనరులు**

**ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఈసీఎల్):** మొత్తం 43,447 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 2,122 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 41,325 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. నాన్-ఎగ్జిక్యూటివ్‌లలో 7,179 మంది ఎం/రేటెడ్, 34,146 మంది డీ/రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు. భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్): మొత్తం 29,741 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 1,755 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 27,986 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ ఉద్యోగులు 6,063 మంది, డీ/రేటెడ్ ఉద్యోగులు 21,923 మంది. సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (సీసీఎల్): మొత్తం 31,726 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 2,071 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 29,655 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 9,268 మంది, డీ/రేటెడ్ 20,387 మంది ఉన్నారు. వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (డబ్ల్యూసీఎల్): మొత్తం 30,898 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 2,001 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 28,897 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 9,009 మంది, డీ/రేటెడ్ 19,888 మంది ఉన్నారు. సౌత్ ఈస్టర్న్ **కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్):** మొత్తం 35,703 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 2,472 మంది



कोल इण्डिया लिमिटेड

COAL INDIA LIMITED
(A Maharatna Company)
(A Govt. of India Undertaking)
Manpower & Industrial Relations department
'Coal Bhawan', Premises No. 04-MAR,
Plot No-AF-III, Action Area -1A, New Town, Rajarhat,
Kolkata – 700 156
Website: www.coalindia.in
CIN No. L23109WB1973GOI028844

(An ISO 9001:2015, ISO 14001:2015 and ISO 50001:2011 Certified Company)

संदर्भ: CIL/C-5B/Workforce-Report/August 2026/ /32 दिनांक:14/09/2026

**Workforce summary for the month of August 2026/अगस्त 2026 का श्रमबल सारांश**

The Workforce strength for CIL as a whole is **2,08,616 as on 01.09.2026 (August 2026)**. It was 2,09,153 as on 01.08.2026 (July 2026). It was 2,12,066 as on 01.04.2026 (March 2026) and the net reduction in last five months is 3450.

| Category -TOTAL | ECL | BCCL | CCL | WCL | SECL | MCL | NCL | CMPDIL | NEC | CIL(HQ) | TOTAL CIL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Board Level Executives (FDs) | 5 | 3 | 5 | 3 | 5 | 2 | 2 | 5 | 0 | 5 | 35 |
| Deputation(CVOs) | 1 | 0 | 1 | 1 | 1 | 1 | 1 | 0 | 0 | 1 | 7 |
| Executives | 2116 | 1752 | 2065 | 1997 | 2466 | 1772 | 1679 | 781 | 62 | 400 | 15090 |
| Total Executives inc. FDs+CVOs | 2122 | 1755 | 2071 | 2001 | 2472 | 1775 | 1682 | 786 | 62 | 406 | 15132 |
| M/Rated | 7179 | 6063 | 9268 | 9009 | 9058 | 5958 | 3440 | 963 | 244 | 221 | 51403 |
| D/Rated | 34146 | 21923 | 20387 | 19888 | 24173 | 12749 | 7799 | 843 | 151 | 22 | 142081 |
| Total Non-Executives Manpower | 41325 | 27986 | 29655 | 28897 | 33231 | 18707 | 11239 | 1806 | 395 | 243 | 193484 |
| TOTAL MANPOWER-CIL AS A WHOLE | 43447 | 29741 | 31726 | 30898 | 35703 | 20482 | 12921 | 2592 | 457 | 649 | 208616 |

| Category -FEMALE | ECL | BCCL | CCL | WCL | SECL | MCL | NCL | CMPDIL | NEC | CIL(HQ) | TOTAL CIL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Board Level Executives (FDs) | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| Deputation(CVOs) | 1 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 1 |
| Executives | 139 | 138 | 209 | 191 | 172 | 104 | 84 | 96 | 6 | 76 | 1215 |
| Total Executives inc. FDs+CVOs | 140 | 138 | 209 | 191 | 172 | 104 | 84 | 96 | 6 | 76 | 1216 |
| M/Rated | 646 | 507 | 888 | 969 | 939 | 978 | 281 | 64 | 28 | 59 | 5359 |
| D/Rated | 2928 | 2011 | 2488 | 2217 | 2166 | 1825 | 254 | 93 | 8 | 4 | 13994 |
| Total Female Non-Executives | 3574 | 2518 | 3376 | 3186 | 3105 | 2803 | 535 | 157 | 36 | 63 | 19353 |
| TOTAL FEMALE MANPOWER-CIL AS A WHOLE | 3714 | 2656 | 3585 | 3377 | 3277 | 2907 | 619 | 253 | 42 | 139 | 20569 |

| Category -MALE | ECL | BCCL | CCL | WCL | SECL | MCL | NCL | CMPDIL | NEC | CIL(HQ) | TOTAL CIL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Board Level Executives (FDs) | 5 | 3 | 5 | 3 | 5 | 2 | 2 | 5 | 0 | 5 | 35 |
| Deputation(CVOs) | 0 | 0 | 1 | 1 | 1 | 1 | 1 | 0 | 0 | 1 | 6 |
| Executives | 1977 | 1614 | 1856 | 1806 | 2294 | 1668 | 1595 | 685 | 56 | 324 | 13875 |
| Total Executives inc. FDs+CVOs | 1982 | 1617 | 1862 | 1810 | 2300 | 1671 | 1598 | 690 | 56 | 330 | 13916 |
| M/Rated | 6533 | 5556 | 8380 | 8040 | 8119 | 4980 | 3159 | 899 | 216 | 162 | 46044 |
| D/Rated | 31218 | 19912 | 17899 | 17671 | 22007 | 10924 | 7545 | 750 | 143 | 18 | 128087 |
| Total Male Non-Executives | 37751 | 25468 | 26279 | 25711 | 30126 | 15904 | 10704 | 1649 | 359 | 180 | 174131 |
| TOTAL MALE MANPOWER-CIL AS A WHOLE | 39733 | 27085 | 28141 | 27521 | 32426 | 17575 | 12302 | 2339 | 415 | 510 | 188047 |

Note:
1. Workforce is inclusive of Board level executives/Functional Directors (FDs), Chief Vigilance Officers (CVOs), executives as well as non-executive employees.
2. Chairman CIL is in additional charge of CMD NCL; D(M) CIL is in additional charge of D(HR) CIL; CMD WCL is in additional charge of D(T) WCL; D(F) ECL is in additional charge of D(F) MCL; D(HR) SECL is in additional charge of D(HR) MCL; D(F) SECL is in additional charge of D(F) NCL; CVO CCL is in additional charge of CVO CMPDIL; D(F) BCCL is in additional charge of D(HR) BCCL; CVO ECL is in additional charge of CVO BCCL.
3. As per reports received from Subsidiary companies.

Contd...

ఎగ్జిక్యూటివ్‌లు, 33,231 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 9,058 మంది, డీ/రేటెడ్ 24,173 మంది ఉన్నారు. మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీఎల్): మొత్తం 20,482 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 1,775 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 18,707 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 5,958 మంది, డీ/రేటెడ్ 12,749 మంది ఉన్నారు. నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎన్‌సీఎల్): మొత్తం 12,921 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 1,682 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 11,239 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 3,440 మంది, డీ/రేటెడ్ 7,799 మంది ఉన్నారు. సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్‌స్టిట్యూట్ (సీఎంపీడీఐ): మొత్తం 2,592 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 62 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 2,530 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 244 మంది, డీ/రేటెడ్ 151 మంది ఉన్నారు. నార్త్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ (ఎన్ఈసీ): మొత్తం 457 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 62 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 395 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 221 మంది, డీ/రేటెడ్ 22 మంది ఉన్నారు. కోల్ ఇండియా ప్రధాన కార్యాలయం: మొత్తం 649 మంది ఉద్యోగులు ఉన్నారు. ఇందులో 406 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 243 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. ఎం/రేటెడ్ 221 మంది, డీ/రేటెడ్ 22 మంది ఉన్నారు.

**మహిళలు 20,569 మంది.. పురుషులు 1,88,047 మంది**

కోల్ ఇండియాలో మొత్తం 20,569 మంది మహిళా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 1,215 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 19,353 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు. పురుష ఉద్యోగుల సంఖ్య 1,88,047గా ఉంది. వీరిలో 13,916 మంది ఎగ్జిక్యూటివ్‌లు, 1,74,131 మంది నాన్-ఎగ్జిక్యూటివ్‌లు ఉన్నారు.

**ఐదు నెలల్లో అనుబంధ సంస్థల్లో ఉద్యోగుల తగ్గుదల**

2026 ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 1 వరకు అనుబంధ సంస్థల వారీగా ఉద్యోగుల సంఖ్యలో మార్పులను పరిశీలిస్తే ఈసీఎల్‌లో అత్యధికంగా 1,045 మంది, ఎస్ఈసీఎల్‌లో 754 మంది, బీసీసీఎల్‌లో 620 మంది, డబ్ల్యూసీఎల్‌లో 435 మంది, సీసీఎల్‌లో 359 మంది, ఎంసీఎల్‌లో 120 మంది, ఎన్‌సీఎల్‌లో 49 మంది, సీఎంపీడీఐలో 46 మంది, ఎన్ఈసీలో 25 మంది తగ్గారు. కోల్ ఇండియా ప్రధాన కార్యాలయంలో మాత్రం 3 మంది పెరిగారు.

అనుబంధ సంస్థ: 1,ఏప్రిల్ 2026 నుంచి 1,సెప్టెంబర్ ,2026 వరకు ఐదు నెలల్లో మార్పులు జరిగాయి . 1,సెప్టెంబర్ ,2026 వరకు ఈసీఎల్ లో 44,492 మంది కి గాను ప్రస్తుతం 43,447 మంది ఉన్నారు .1,045 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 1,017 తగ్గినట్లు నివేదికలో తెలిపారు .అదేవిధంగా బీసీసీఎల్ 44,492 మంది కి గాను ప్రస్తుతం 43,447 మంది ఉన్నారు .1,045 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 1,017 తగ్గినట్లు నివేదికలో తెలిపారు .అదేవిధంగా బి సి సి ఎల్ లో 30,361 మంది కి గాను ప్రస్తుతం 29,741 మంది ఉన్నారు 620 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 635తగ్గినట్లు, ఇక సీసీఎల్ లో 32,085 మంది కి గాను ప్రస్తుతం 31,726 మంది ఉన్నారు 359 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పుల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 255 తగ్గినట్లు, ఇక డబ్ల్యూసీఎల్ లో 31,333 మంది కి గాను ప్రస్తుతం 30,898 మంది ఉన్నారు 435 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పుల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 646 తగ్గినట్లు, ఇక ఎస్ఈసీఎల్ లో 36,457 మంది కి గాను ప్రస్తుతం 35,703 మంది ఉన్నారు 754 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 455 తగ్గినట్లు వివరించారు . అలాగే ఎంసీఎల్ లో 20,602 మంది కి గాను ప్రస్తుతం 20,482మంది ఉన్నారు 120 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 329 తగ్గినట్లు, ఇక ఎన్‌సీఎల్ 12,970 మంది కి గాను ప్రస్తుతం 12,921 మంది ఉన్నారు 49 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 230 తగ్గినట్లు, ఇక సీఎంపీడీఐ లో 2,638 మంది కి గాను ప్రస్తుతం 2,592మంది ఉన్నారు 46 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 18 తగ్గినట్లు, ఇక ఎన్ఈసీ లో 482 మంది కి గాను ప్రస్తుతం 457 మంది ఉన్నారు 25 తగ్గగా, గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 21 తగ్గినట్లు, ఇక కోల్ ఇండియా హెచ్‌క్యూ లో 646 మంది కి గాను ప్రస్తుతం 649 మంది ఉన్నారు. 3 పెరగగా , గత ఏడాది ఇదే కాలంలో మార్పు ల ప్రకారం 1,సెప్టెంబర్ ,2025 వరకు 6 తగ్గినట్లు నివేదికలో వివరించారు. తాజా నివేదిక ప్రకారం 2026 ఏప్రిల్ 1న కోల్ ఇండియా మొత్తం మానవ వనరుల సంఖ్య 2,12,066 కాగా, సెప్టెంబర్ 1 నాటికి 2,08,616కు చేరింది. ఈ విధంగా ఐదు నెలల్లో మొత్తం 3,450 మంది తగ్గారు. గత ఏడాది ఇదే కాలంలో 3,612 మంది తగ్గినట్లు నివేదికలో తెలిపారు .వర్క్‌ఫోర్స్ గణాంకాల్లో బోర్డు స్థాయి ఎగ్జిక్యూటివ్‌లు, ఫంక్షనల్ డైరెక్టర్లు, చీఫ్ విజిలెన్స్ అధికారులు, ఇతర ఎగ్జిక్యూటివ్‌లు, నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులందరినీ కలిపి లెక్కించినట్లు నివేదిక స్పష్టం చేసింది. అనుబంధ సంస్థల నుంచి అందిన నివేదికల ఆధారంగా ఈ గణాంకాలను రూపొందించినట్లు స్పష్టం చేశారు . కోల్ ఇండియా చైర్మన్ అదనపు బాధ్యతగా ఎన్‌సీఎల్ సీఎండీ బాధ్యతలు నిర్వహిస్తున్నారని, కోల్ ఇండియా డైరెక్టర్ (మార్కెటింగ్) అదనపు బాధ్యతగా డైరెక్టర్ (హెచ్ఆర్) బాధ్యతలు నిర్వహిస్తున్నారని అలాగే డబ్ల్యూసీఎల్, ఎంసీఎల్, ఎస్ఈసీఎల్, ఎన్‌సీఎల్, బీసీసీఎల్, ఈసీఎల్, సీఎంపీడీఐ తదితర సంస్థల్లో పలువురు డైరెక్టర్లు, సీవీఓలు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు నివేదికలో వివరించారు. ఈ నివేదికను కోల్ ఇండియా జనరల్ మేనేజర్ దుర్గా ప్రసాద్ సామల్ (హెచ్ఆర్--ఎంపీ అండ్ ఐఆర్) సెప్టెంబర్ 14, 2026న విడుదల చేశారు. నివేదిక ప్రతులను కోల్ ఇండియా చైర్మన్ టెక్నికల్ సెక్రటరీతో పాటు ఈఆర్‌పీ, సిస్టమ్స్, ఉత్పత్తి, ఆర్థిక, సమన్వయ తదితర విభాగాల జనరల్ మేనేజర్లకు, డైరెక్టర్ (హెచ్ఆర్/ఔద్యోగిక సంబంధాలు) టెక్నికల్ సెక్రటరీకి పంపించారు.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆప్యాయత అభివృద్ధిపై ఆరా

**అటవిశాఖ అడ్డంకులు, మున్సిపల్ కు నిధులు కోరిన బొజ్జు పటేల్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 22( ప్రజా జ్యోతి)** ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పలువురు మంత్రులు ఎమ్మెల్యేలతో తోపాటు ఎస్సీ, ఎస్టీ ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పాల్గొన్న ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్ ను ఆప్యాయతగా వెన్నుత డుతూ, సీఎం రేవంత్ రెడ్డి మాటా మంతి చేశారు ఈ సందర్భంగా వెడమ బొజ్జు పటేల్ ఖానాపూర్ గిరిజన నియోజకవర్గం లోని ప్రజలకు ఇబ్బందులు అటవీశాఖ ద్వారా ఇళ్ల నిర్మాణాలు రోడ్లు ఇతర పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అన్నారు వాటిని నివారించాలని అలాగే తన నియోజకవర్గంలోని ఏకైక మున్సిపాలిటీ ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా కోరునట్లు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తెలిపారు

## రిమ్స్ ను సందర్శించిన కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)**పట్టణంలోని రిమ్స్ ఆసుప త్రి ఎస్ ఎన్ సీయూ వార్డు లో జరిగిన ప్రమాద ఘటన పై ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీని వాస రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం ఆస్పత్రిలోని ఎస్ ఎన్ సీయూ వార్డును ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్, కాంగ్రె స్ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై రిమ్స్ డైరెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు చిన్నారులు మృతి చెందడం పై విచారం వ్యక్తం చేశారు.బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. మిగతా చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# వయోవృద్ధుల సాధికారిత రాష్ట్ర పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సెప్టెంబర్ 26లోపు దరఖాస్తులు సమర్పించాలి**

**మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా 2026 సంవత్సరానికి వయోవృద్ధుల సాధికారిత రాష్ట్ర పురస్కారాల ప్రదానం కోసం అర్హులైన వ్యక్తులు, సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు ఈ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత విభాగంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజన్లు దరఖాస్తు చేసుకోవచ్చు. వయస్సు పైబడినప్పటికీ సామాజిక సేవ, సమాజ అభివృద్ధి, విద్య, వైద్యం, ఆరోగ్య సేవలు, కళలు, సాహిత్యం, సంస్కృతి, క్రీడలు, వ్యవసాయం, అనుబంధ రంగాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, ప్రజా సేవ, పర్యావరణ పరిరక్షణ, సమాజ సంక్షేమం తదితర రంగాల్లో గణనీయమైన కృషి చేసిన వారికి ఈ విభాగంలో అవకాశం ఉంటుందన్నారు .అలాగే వయోవృద్ధుల సంక్షేమం కోసం అసాధారణమైన సేవలు అందిస్తున్న వ్యక్తులు, నిరంతరం సహకరిస్తున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వయోవృద్ధుల రక్షణ, సంక్షేమం, వారి శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సు కోసం కృషి చేయడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కార్యక్రమాలు చేపట్టడం వంటి సేవలను పరిగణనలోకి తీసుకుంటారు. సంస్థాగత విభాగంలో వయోవృద్ధులకు అసాధారణమైన సేవలు అందిస్తున్న సంస్థలు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వయోవృద్ధుల సంఘాలు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, ఇతర సంస్థలు దరఖాస్తు చేసుకోవచ్చు. వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ, రక్షణ, సాధికారత కోసం నిరంతర, విస్తృత, ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్న సంస్థలను ఈ పురస్కారాలకు పరిగణనలోకి తీసుకుంటారు. దరఖాస్తు ఫారం, మార్గదర్శకాల కోసం ఞఞఞ.ఞంఏ.వశ్రీఖఅఞ్ఞుఖ.ప్రశీఙ.అఅ వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు సూచించారు. దరఖాస్తుదారులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను జతచేసి సెప్టెంబర్ 26, 2026 సాయంత్రం 5 గంటలలోపు హార్డ్ కాపీని సమర్పించాలి. దరఖాస్తులను సంచాలకుల కార్యాలయం, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ, గ్రౌండ్ ఫ్లోర్, దివ్యాంగుల సంక్షేమ భవన్, నల్లగండ్ల ఎక్స్ రోడ్, మలక్‌పేట్, హైదరాబాద్--500036 చిరునామాకు పంపించాలని మరిన్ని వివరాల కోసం 8688531109 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి, మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ, మంచిర్యాల జిల్లా అధికారి తెలిపారు.

# అదిలాబాద్ రిమ్స్ ఘటన లో మరణించిన పసికందుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి



**ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించాలి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్య క్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రిలో జరిగిన ఘటనపై పూ ర్తిస్థాయి విచారణ జరిపి బా ధ్యులపై కఠిన చర్యలు తీసు కోవాలని, బాధిత కుటుం బాలకు కోటి రూపాయల న ష్టపరిహారం అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు.ఎమ్మార్పీఎస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు,డివిఎంసి మెంబర్.. ఆరెల్లి మల్లేష్ మాదిగ మంగళవారం ఉదయం రిమ్స్ ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం అర్ధరాత్రి రిమ్స్ ఆస్పత్రి చిన్నారుల ఐ సియులో షార్ట్ సర్క్యూట్ ప్రమా దవశాత్తు జరిగిన ఘటనలో ముగ్గురు చిన్నారులు మర ణించడం, 20 మంది చిన్నారులు ప్రాణాపాయ స్థితిలో ఉండడం అత్యంత బాధాకరం అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన ఇలాంటి ఘట నల ద్వారా నవజాత పసి కందులు మరణించడం మనసును కదిలివేస్తుందని అన్నారు.కేంద్ర,రాష్ట్రాల ప్రభు త్వలకు ఏమాత్రం మానవత్వం ఉన్న తక్షణమే చని పోయిన పసికందులకు టుంబాలకు కోటి రూపాయల ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.పేద ప్రజలకు ప్రాణ వరప్రదాయని రిమ్స్ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ, క్రిటికల్ కేర్ అందుబాటులోకి వచ్చాయని, ఒక వైపు చెబుతూనే మరోవైపు సిబ్బందిని నియమించకుండా సరైన వైద్య సే వలు, సదుపాయాలు అందక రోగులు ఇబ్బంది పడు తున్నారని అన్నారు. అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రులు స్వతహాగా ఏర్పాటు చేసుకొని రిమ్స్‌లో డాక్టర్లు సమయ పాలన పాటించకుండా నిర్ల క్ష్యం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆస్పత్రిలో అనేక సమ స్యలు, లోపాలను పరిష్క రించే విదంగా చర్యలు తీ సుకోవాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.బాధితకు టుంబాలను ఆదుకునేంత వరకు ఎమ్మార్పీఎస్ అన్ని ప్రజా సంఘాలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ సీనియర్ నాయకులు ఇంద్ల ఎల్లన్న మాదిగ, రోడ్డ గంగన్న తరుడి శంకర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి )** సోమవారం అర్ధ రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి లోని నవజాత శిశువుల వార్డులో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర వై ద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం రిమ్స్ ఆస్పత్రిని సందర్శించారు.అగ్ని ప్రమాదం అనంతరం చేపట్టిన స హాయక చర్యలను మంత్రి పరిశీలించారు. నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆ దేశించారు. స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా,జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నిర్మల్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏనుగందుల నారాయణ



**ఖానాపూర్ ఆగస్టు 22( ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ ఓబిసి విభాగం నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఖానాపూర్ పట్టణానికి చెందిన ఎనుగందుల నారాయణను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు బడిపోతున్న జిల్లా స్థాయి కమిటీని ప్రకటించారు ఇందులో పార్టీకి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నారాయణను ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ప్రకటనలో తెలిపారు అయితే ఇదివరకు నారాయణ మన్ కీ బాత్ ఖానాపూర్ కన్వీనర్‌గా కొనసాగారు. ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం జిల్లా ఓబీసీ కార్యవర్గంలో ప్రధానమైన బాధ్యత అప్పజెప్పడం జరిగిందని అన్నారు

**పార్టీ ప్రతిష్టకు పాటు పడతా నారాయణ వెల్లడి**

భారతీయ జనతా పార్టీ అధిష్టానం తమకు ఈ పదవి రావడానిక కృషిపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి పార్టీలో జిల్లా స్థాయిలో గుర్తింపు పోశీదలని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్లతో పాటు పలువురు స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రతిష్టతకు బలోపేతానికి తమ వంతుకృషి చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేస్తామన్నారు ఖానాపూర్ పాత తాలూకాలోని ఖానాపూర్ కడెం దస్తురాబాదు మండలానికి చెందిన నాయకులు సైతం వివిధ ఉపాధ్యక్షులు కార్యదర్శి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారని వీరితోపాటు కలిసి పాత తాలూకాలో పార్టీ బలోపేతం చేసేందుకు కలుపుకోలుగా పనిచేసి వాటితోపాటు ఖానాపూర్ పాత తాలూకా అభివృద్ధికి సమిష్టి కృషి చేస్తామన్నారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి





**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**

**మంచిర్యాల, 22, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. మంగళవారం చెన్నూర్‌లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్, సూపర్‌వై జర్లు, బూత్ స్థాయి అధికారులతో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ఇప్పటివరకు జరిగిన పురోగతిని సమీక్షించారు. ప్రక్రియలో భాగంగా నోటీసులు అందించిన ఓటర్లకు హియరింగ్ నిర్వహిస్తున్నామని, సంబంధిత ఓటర్ల క్లెయిమ్‌లు, అభ్యంతరాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారిం చి, క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని, నిర్దేశిత గడువులోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ భద్రతా చర్యలు




**నిఘా నీడలో నిమజ్జన శోభాయాత్రకు ఏర్పాట్లు**

**రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా**

**మంచిర్యాల, 22,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జన మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వివరించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 5,189 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయగా, పెద్దపల్లి జోన్ పరిధిలో 2,659, మంచిర్యాల జోన్ పరిధిలో 2,530 విగ్రహాలు ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి జోన్ పరిధిలో 36, మంచిర్యాల జోన్ పరిధిలో 41 నిమజ్జన ప్రాంతాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పెద్దపల్లి జోన్‌లో గోదావరి బ్రిడ్జి, గోలివాడ, మంథని గోదావరి ప్రాంతాలు, పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు, మినీ ట్యాంక్‌బండ్, సుల్తానాబాద్ చెరువు, హుస్సేన్‌మియా వాగు, మానేరు వాగు తదితర ప్రాంతాల్లో నిమజ్జనం నిర్వహించనున్నారు. మంచిర్యాల జోన్‌లో గోదావరి బ్రిడ్జి, గూడెం బ్రిడ్జి, గోదావరి పుష్కర ఘాట్, లక్షెట్టిపేట, గౌతమేశ్వర టెంపుల్, మంచిర్యాల, ఇంటెక్‌వెల్, సీతారాంపల్లి, గోదావరి ప్రవాహ ప్రాంతాలు, బెల్లంపల్లి పోచమ్మ చెరువు, చెన్నూరు పెద్దచెరువు, సాలిగాం ప్రాజెక్టు, సల్వాల వాగు తదితర ప్రాంతాలను నిమజ్జన కేంద్రాలుగా ఏర్పాటు చేశారు.నిమజ్జనోత్సవం సందర్భంగా కమిషనరేట్ పరిధిలో సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇందులో ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎస్అండ్‌పీసీ సిబ్బంది పాల్గొంటారన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేశారు.ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు, ఫ్లడ్‌లైట్లు, క్రేన్లు, ప్లాట్‌ఫారాలు, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నారని, అన్ని నిమజ్జన ప్రాంతాలను సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడంతో పాటు, నిమజ్జన శోభాయాత్రను డ్రోన్ కెమెరాలతో కూడా పర్యవేక్షించనున్నారని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.గణేష్ ఉత్సవ కమిటీలు వీలైనంత త్వరగా పూజా కార్యక్రమాలను ముగించి, వెలుతురు ఉన్న సమయంలోనే విగ్రహాలను నిమజ్జన ప్రదేశాలకు జాగ్రత్తగా తరలించాలని సీపీ సూచించారు. శోభాయాత్రలో చిన్నారులు, మహిళల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై ప్రయాణించే చిన్నారులు ప్రమాదాలకు గురికాకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలను ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని, పోలీస్ శాఖకు సహకరించి కార్యక్రమాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని సీపీ కోరారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా డీజేలు వినియోగించడం, బాణాసంచా కాల్చడం నిషేధం అని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని నిర్వహించే గణేష్ నిమజ్జన కార్యక్రమం మతసామరస్యానికి ప్రతీకగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా విజ్ఞప్తి చేశారు.

## గర్భిణులు, బాలింతలు 'ఆరోగ్య లక్ష్మి' సేవలను ఉపయోగించుకోవాలి:

-- ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమారాణి



**నేరడిగొండ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి) :**మండలంలోని రాజుర గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ మాసం' సందర్భంగా అంగన్వాడీ నిర్వహణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పి. ఉమారాణి ముఖ్య అతిథిగా హాజరై కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ.. ప్రభుత్వం 'ఆరోగ్య లక్ష్మి' పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, మరియు చిన్న పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకే ప్రభుత్వం పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రేమ, ఉపాధ్యాయురాలు ప్రతిభ, ఆశా కార్యకర్త లావణ్యతో పాటు ఇతర సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సింగరేణి మారుపేర్ల కమిటీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు బాధితుల వినతి



**మంచిర్యాల, 22,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి మారుపేర్ల సమస్యపై ఏర్పాటు చేసిన కమిటీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి, ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ కొత్తగూడెం ప్రాంతానికి చెందిన మారుపేర్ల బాధితులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కలిసి వినతిపత్రం అందజేశారు.సింగరేణి మారుపేర్ల సంఘం అధ్యక్షుడు లక్కా శ్రావణ్ గౌడ్ ఆదేశాల మేరకు బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. మారుపేర్ల సమస్యను పలుమార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. అయితే కమిటీ ప్రక్రియ ఇంకా పూర్తికాకపోవడంతో ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న బాధితులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కమిటీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును బాధితులు కోరారు.ఈ కార్యక్రమంలో పాయం సూరయ్య, అడ్డంకి రంజిత్, చింత పెంటయ్య, రమేష్, శోభన్, లంబాడి, తారాచంద్, యాదగిరి, వాసవి రాములు, గుగ్లోత్ లచ్చు తదితరులతో పాటు పలువురు మారుపేర్ల బాధితులు పాల్గొన్నారు

## బి జే పి అసెంబ్లీ ప్రతిపక్ష

### నేత ఏలేటి మహేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్



**ఖానాపూర్ సెప్టెంబరు 22 (ప్రజా జ్యోతి )** భారతీయ జనతా పార్టీ నిర్మల్ శాసనసభ్యులు ప్రతిపక్ష నేత మహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ కౌన్సిలర్లు బొప్పరపు సత్యవతి గుమ్ముల ఆనంద్ అశోక్ బండి పల్లి సింధుజ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## రిమ్స్‌లో ఏసీ షార్ట్ సర్క్యూట్ ఘటనపై జోగు రామన్న ఆరా

### పిల్లల వార్డులో భయాందోళన ఘటనపై సమగ్ర విచారణ జరపాలి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి లోని పిల్లల వార్డులో ఏసీ నుంచి అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదంచో టుచేసుకోవడంతో భయాం దోళన వాతావరణం నెల కొంది. విషయం తెలుసుకు న్న మాజీ మంత్రి జోగు రామన్న హుటాహుటిన రిమ్స్ ఆస్పత్రికి చేరుకుని పిల్లల వార్డును సందర్శించారు.అక్కడి పరిస్థితులను పరిశీలించిన ఆయన వైద్యులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లల పరిస్థితి, చికిత్స అందుతు న్న విధానం, ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర మనోవే దనకు గురవడం బాధాకర మన్నారు.ఈ ఘటనలో ము గ్గురు చిన్నారులు మృతి చెందడం తీవ్రంగా కలచివే సిందని జోగు రామన్న అ న్నారు. మిగిలిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యు లు, ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.రిమ్స్ వంటి కీలక మైన ప్రభుత్వ ఆస్పత్రిలో ఏ సీలు, విద్యుత్ పరికరాలని ర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వహణలో నిర్లక్ష్యం జ రిగిందా అనే అంశంపై సమ గ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలోని ఏసీ వ్యవస్థ, విద్యుత్ పరికరాల నిర్వహణపై పూర్తి స్థాయి తనిఖీలు చేపట్టి భవి ష్యత్తులో ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం పర్యవేక్షణ లోపం నిర్ల క్ష్యం వీడి ఇకనైనా మెరుగైన ప్రమాణాలకు దుష్ట సారించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా ప్రభుత్వం స్పందించి మరుగైన వసతు లు,ప్రమాణాల పట్ల పై దృష్టి సారించాలన్నారు.

## గణపతి విగ్రహ నిమజ్జ నానికి క్రేన్ ఏర్పాటు



**ఖానాపూర్ సెప్టెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని గణేష్ నిమజ్జన శోభాయాత్రకు కావలసిన క్రేన్ నుమున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ మంగళవారం పండితులు చక్రపాణి నరసింహమూర్తిచే పూజలు నిర్వహించి ప్రారంభించారు ఖానాపూర్ పట్టణంలోని అవసరమైన గణేష్ మండపాలను కొరకు ఉపయోగించుకోవాలని అన్నారు వయా మండపాల్లో గల గణేష్ విగ్రహాలను జాగ్రత్తగా ఎత్తి వాహనాల్లో పెట్టడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజురా సత్యం నిమ్మల రమేష్ గుమ్ముల అశోక్ ఆనంద్ నాయకులు మేస్ సతీష్ గౌరె గంగాధర్ బండి ప్రకాష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజాసేవలో ముందుండే విశ్వప్రసాద్‌రావుకు అభినందనల వెల్లువ

### ఘనంగా జన్మదిన వేడుకలు..

### కార్యకర్తలు, అభిమానుల సందడి



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 22 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు విశ్వప్రసాద్‌రావును కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై విశ్వప్రసాద్‌రావు ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనవంతు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. జిల్లా అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఆయన తనవంతు కృషి చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వామ్యం చేస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. కార్యకర్తలతో సన్నిహితంగా ఉంటూ వారికి ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు.జన్మదినం సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫోన్, సామాజిక మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. విశ్వప్రసాద్‌రావు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజాసేవలో మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ విశ్వప్రసాద్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

# రిమ్స్‌లో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్









**రిమ్స్ చిన్నారుల మృతి ప్రభుత్వ హత్యలే**

**అగ్నిప్రమాదంలో గాయపడి సురక్ష ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**చిన్నారుల మరణానికి ప్రభు త్వమే బాధ్యత వహించాలి**

**ప్రాణం పోయాల్సిన ఆసుప త్రిలోనే ప్రాణాలు పోతున్నాయి**

**ఆసుపత్రిలో పర్యవేక్షణ కరువైంది**

**3 ఏండ్లు గడిచిన ప్రభుత్వం రిమ్స్ ఆసుపత్రికి ఒక్క రూపాయి కేటాయించలేదు**

**చిన్నారుల వార్డులో అగ్నిప్రమాదం బాధాకరం**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22, (ప్రజాజ్యోతి)** సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటు చేసుకున్న అగ్నిప్రమాద ఘ టనలో బాధితులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చికిత్స పొందుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులను కలిసి ఘటన వివరాలను అడిగి తెలు సుకున్నారు. అగ్నిప్రమాదంలో ఇచ్చొడకి చెందిన శిశువు మృతి చెందడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర విచారం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ప్రజలు భరోసాతో రిమ్స్ ఆసుపత్రికి వస్తారని, కానీ ప్రాణం పోయాల్సిన ఆసు పత్రిలోనే ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే చిన్నారుల ప్రాణాలు పోయాయని అన్నారు. 3 ఏండ్లు గడిచినా రిమ్స్ ఆసుపత్రిని కనీసం మంత్రులు, అధికారులు సం దర్శించకపోవడం సిగ్గు చేటన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించలే కపోతున్న ప్రభుత్వం తక్షణ మే బాధితులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ప్రవేటు ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న చిన్నారులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్, జోగు రామన్న పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటిక ప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యతారాహి త్యంగా ఉన్న అధికారులు, సిబ్బంది పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన చిన్నారులకు ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబాలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గాయపడి చికిత్స పొందుతున్న చిన్నారుల పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహిం చాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్ర మాదాలు పునరావృతం కాకుండా ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అవ సరమైన సహాయ సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## వినాయకుడి మెడలో నోట్ల దండ చోరీ..

**చాకచక్యంగా పట్టుకున్న యువకులు**

**కరీంనగర్ :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో వినాయక చవితి వేడుకల వేళ ఒక ఆసక్తికర ఉదంతం చోటుచేసుకుంది. పట్టణంలోని బద్దిపోచమ్మ వీధిలో జీవైసీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహానికి రూ. 500 నోట్లతో రూపొందించిన రూ.50 వేల విలువైన భారీ నోట్ల దండను నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో అలంకరించారు. అయితే, తెల్లవారుజామున సమయం చూసి అక్కడకు చేరుకున్న ఓ అపరిచిత వ్యక్తి ఆ నోట్ల దండను కాజేశాడు. అయితే, మండపం సమీపంలో ఉన్న యూత్ సభ్యులు ఆ చోరీ యత్నాన్ని వెంటనే గమనించారు. దీంతో భయపడి పారిపోతున్న నిందితుడిని యువకులు వెంబడించి, కొంతదూరంలోనే చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.50 వేల విలువైన నోట్ల దండను స్వాధీనం చేసుకుని, నిందితుడిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, అదుపులోకి తీసుకున్న యువకుడి నేపథ్యంపై విచారణ వేగవంతం చేశారు

## చౌటపల్లిలో ఘనంగా నవరాత్రి వేడుకలు

**తాండూరు :** తాండూరు మండలం చౌటపల్లి గ్రామపంచాయతీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీలు గ్రామస్తులను అలరించాయి. యువత, భక్తులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంచిర్యాల జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గణపతి నవరాత్రి వేడుకలు గ్రామ ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శాలిగామ బానయ్య, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దబోయిన శంకర్ ఆర్ఎంపి, వార్డు మెంబర్ రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమయ్య, గ్రామ నాయకులు, మాజీ సర్పంచ్ చీమల శంకర్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు**

**మణుగూరు తహశీల్దార్ కార్యాలయం సిబ్బందికి సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సూచనలు**

**భద్రాద్రి కొత్తగూడెం** మణుగూరు తహశీల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ విభాగాలను పరిశీలించి రెవెన్యూ సిబ్బంది పనితీరును, ప్రజలకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు రెవెన్యూ అంశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులు, రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది

## నిమజ్జనానికి నీరు అందించలి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**హుజురాబాద్ :** గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో నిమజ్జనానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ప్రస్తుతం కెనాల్‌లో తగినంత నీరు లేకపోవడంతో నిమజ్జనానికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. నిమజ్జనానికి అనుకూలంగా ఉండేలా వెంటనే ఎస్సారెస్పీ ద్వారా కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని కోరారు. హుజురాబాద్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలకు ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేస్తే గణేష్ నిమజ్జన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కెనాల్‌లో నీటిని విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆపద మిత్ర శిక్షణతో సామాజిక సేవకు సిద్ధమైన వాలంటీర్లు

**కరీంనగర్ :** ఆపద సమయంలో తక్షణమే స్పందించి ప్రాణాలను కాపాడేలా వాలంటీర్లను తీర్చిదిద్దడమే ఆపద మిత్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శిక్షణ లక్ష్యమని వక్తలు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా గుడిపేట 13వ బెటాలియన్‌లో సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు నిర్వహించిన వారం రోజుల శిక్షణలో విపత్తుల సమయంలో జాగ్రత్తలు, ప్రథమ చికిత్స, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానాలపై శిక్షణ ఇచ్చారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజ సేవకు వినియోగించాలని సూచించారు. 13వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, శిక్షణను కేవలం సర్టిఫికెట్‌కే పరిమితం చేయకుండా అవసరమైన సమయంలో ప్రజలకు సహాయం చేయాలని అన్నారు. ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల నుంచి 67 మంది వాలంటీర్లు పాల్గొనడం అభినందనీయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ గౌరవ అధ్యక్షులు సురేందర్ రెడ్డి తదితరులు వాలంటీర్లను అభినందించారు. శిక్షణ పూర్తి చేసిన వారికి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కిట్లు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అర్జున్, ఎలిజబెత్ రాణి, రాజేందర్, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుల దర్శనం..కందుల సంధ్యారాణి

**గోదావరిఖని:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి సందర్శించి, గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులతో కలిసి గణనాథుని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తుల కోసం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని స్వయంగా భోజనాలను వడ్డించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సేవాభావం, సామాజిక స్ఫూర్తిని పెంపొందించేలా